RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :161 సోమవారం , సెప్టెంబర్ 29, 2025, పేజీలు -20 వెల :5/-



## పదేళ్లు సమయం ఇవ్వండి

## న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఫ్యూచర్ సిటీ పై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారని నొక్కిచెప్పారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, వచ్చాయని గుర్తుచేశారు. గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పుకొచ్చారు. ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి- మిగతా2లో

## అంబర్‌పేటలో సీఎం రేవంత్ పర్యటన..

### ఆరు ఎస్టీపీలు ప్రారంభం..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహానగరంలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేసే లక్ష్యంతో STPలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోని అంబర్‌పేటలో జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలను - మిగతా2లో



## తుమ్మిడిహెట్టిపై వచ్చే నెల్లో మహారాష్ట్రకు సీఎం

150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి కసరత్తు షురూ
- మిగతా2లో



## రేవంత్ రెడ్డి వల్లే రూ.15 వేల కోట్ల లాస్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంభావం వల్లే తెలంగాణకు రూ.15 వేల కోట్ల నష్టం వాటిల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి చేతకాని తనం, అహంభావం కారణంగా రాష్ట్రాభివృద్ధి గాడి తప్పిందని ఆయన వ్యాఖ్యానించారు. మెట్రో రైల్ ను 'ఎల్ అండ్ టి' సంస్థ కోసం తీసుకుంటామన్న రేవంత్ ప్రభుత్వ నిర్ణయం వలన రూ. 15,000 కోట్ల భారం ప్రజలపై పడిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ అవసరాల కోసం, ఉనికిలో లేని ఫోర్త్ సిటీ వైపు మళ్లించే నెపంతో, ఏకపక్షంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్‌ను రద్దు చేశారని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ వద్ద అక్రమ కేసులు పెడతామని ఎల్-టీ వంటి భారీ కార్పొరేట్ సంస్థను బెదిరించారని - మిగతా2లో

## ఉధృతంగా మూసీ ప్రవాహం.. నిలిచిన రాకపోకలు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు దంచికొడుతుండటంతో చెరువులు, వాగులకు వరద నీరు భారీగా చేరుకుంది. అయితే, యాదాద్రి జిల్లాలో ఉధృతంగా మూసీ నది ప్రవహిస్తోంది. జూలూరు - రుద్రవల్లి బ్రిడ్జిపై నుంచి మూసీ వరద ఉధృతి పొటెత్తింది. మూసీ ఉధృతితో పోచంపల్లి -బీబీనగర్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వలిగొండ మండలం సంగెం - భీమలింగం కత్వ వద్ద పై నుంచి మూసీ వరద ప్రవహిస్తోంది. దీంతో చౌటుప్పల్ - భువనగిరి మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బారీకేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. దెబ్బతిన మూసారాంబాగ్ రోడ్డు అయితే, భారీ వర్షంతో వచ్చిన వరదకు దెబ్బతింది మూసారాంబాగ్ రోడ్డు. దీంతో ఈ ప్రాంతంలో రాకపోకలు పూర్తిగా ఆపేశారు అధికారులు. ఇటీవల కురిసిన వర్షానికి భారీగా వరద చేరుకోవడంతో మూసారాంబాగ్ బ్రిడ్జిపై తాత్కాలికంగా ఉన్న సర్వీసు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రోడ్డు పెచ్చులు ఊడిపోయింది. రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోయింది. → 2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. స్పందించిన బండారు విజయలక్ష్మి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అభ్యర్థిని బీజేపీ నిర్ణయం మేరకే ఖరారు చేస్తారని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె, అలాయ్ బలాయ్ కార్యక్రమం చైర్మన్ బండారు విజయలక్ష్మి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో బండారు విజయలక్ష్మి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై - మిగతా2లో

## మూసీ ముంచెత్తడం వెనక రేవంత్ కుట్ర

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1,50,000 కోట్ల దోపిడీ కోసమే హైదరాబాద్ ప్రజలను మూసీ వరదలో ముంచారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1,50,000 కోట్ల దోపిడీ కోసమే హైదరాబాద్ ప్రజలను మూసీ వరదలో ముంచారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సిఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. - మిగతా2లో

## సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం



-ఐదు ఎకరాల 15 గుంటల స్థలంలో ఉన్న బతుకమ్మ కుంటకు పునరుజ్జీవం పోసింది

- హైడ్రా. రూ.7 కోట్ల 40 లక్షలతో సుందరీకరణ

- బతుకమ్మ కుంటలో చిల్డ్రన్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, చుట్టూ వాక్ వే ఏర్పాటు - మిగతా2లో



## విజయ్‌కి షాక్.. హైకోర్టును ఆశ్రయించినబాధిత కుటుంబాలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తమిళనాడు రాజకీయ చరిత్రలో అత్యంత విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. తమిళగ వెట్రి కగళం అధినేత విజయ్ కరూర్‌లో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 40 మంది మృతి చెందగా.. 100 మందికి పైగా తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో 48 మంది ఐసియులో ఉన్నారు. - మిగతా2లో

## అన్ని రంగాల్లో మహిళలు ప్రతిభ చాటుతున్నారు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) దేశవ్యాప్తంగా నారీ శక్తికి నిదర్శనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని భారత్ ప్రధాని మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. దుర్గా నవరాత్రుల సందర్భంగా శక్తి ఉపాసన చేస్తామని అన్నారు. మన్ కీ బాత్ 126వ ఎపిసోడ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.. అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభ చాటుతున్నారని, సముద్రంలో ఇద్దరు మహిళలు 8 నెలలపాటు 50 వేల. కిలో మీటర్ల యాత్ర చేశారని కొనియాడారు. ఇద్దరు లెఫ్టినెంట్ కమాండర్లు దిల్ నా, రూప ధైర్య సాహసాలు ప్రదర్శించారని, ప్రసిద్ధ భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్, గాయని లతా మంగేశ్వర్ జయంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ఉరి కంబం ఎక్కారని నరేంద్ర మోడీ తెలిపారు. ఉరికంబం ఎక్కే ముందు అంగ్లేయుకలు లేఖ రాశారని, ఆంగ్లేయులకు భగత్ సింగ్ లేఖ సాహసానికి నిదర్శనమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భగత్ సింగ్ ఎప్పుడు ముందుండేవారని ప్రశంసించారు. తనను ఉరికంబానికి బదులుగా - మిగతా2లో

## డ్రగ్స్‌పై నిఘా ఉంచుతాం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) శాంతి భద్రత విషయంలో గతంలో వ్యవహరించినట్లుగానే ముందు ముందు ఉంటానని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా నియమితులైన వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోకి తిరిగి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ సిపిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం.. తిరిగి తనను ఆ పదవిలో నియమించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి -2లో

## హాజీపూర్‌లో నకిలీ నోట్ల కలకలం..

### ఆ బ్యాంకు పేరుతో నోట్లు..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హాజీపూర్ మండలం గుడిపేటలో నకిలీ నోట్లు కలకలం రేపాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గుడిపేటలో - మిగతా2లో

# పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా

-మొదటిపేజీ తరువాయి: మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

మా లక్ష్యం ఇదే..

'రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణం మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తా. ప్రపంచంలో ఎవరూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులకు సూచన చేస్తున్నాను. 2026 డిసెంబర్‌లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వల్లే రూ.15 వేల కోట్ల లాస్ : కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి: ఇది కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, కమీషన్ల కోసమేనని కేటీఆర్ అన్నారు. 'నేషనల్ టెలివిజన్ లోనే స్వయంగా ఎల్-టీ కంపెనీ సీఎఫ్ఓను జైల్లో పెట్టాల్సిందిగా పోలీసులను కోరానని గొప్పలు చెప్పుకున్నారు.. ఎల్-టీ ప్రతిష్టను దిగజార్చి, సంస్థను నాశనం చేయడానికి ప్రయత్నించారు. అయితే, అదృష్టవశాత్తూ ఎల్-టీ తెలంగాణ ప్రజల్లాగా చేతకాని ముఖ్యమంత్రిని భరించాల్సిన అవసరం లేకపోయింది. అందుకే వారు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోతున్నారు. సీఎం మితిమీరిన అహంభావం, గూండాగిరి కారణంగా రాష్ట్ర పన్ను చెల్లింపుదారులపై రూ. 15,000 కోట్ల అప్పు భారం పడనుంది. ప్రభుత్వ చేతకానితనం వల్లే రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోయింది. ఆరోగ్యశ్రీ పథకం స్తంభించింది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అటకెక్కినాయి. కానీ కార్పొరేట్ కంపెనీ రుణాన్ని భరించేందుకు మాత్రం రేవంత్ రెడ్డికి నిధులు ఉన్నాయి'. అని కేటీఆర్ రేవంత్ సర్కారుపై తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ఎక్స్' ఖాతాలో కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

# మూసీ ముంచెత్తడం వెనక రేవంత్ కుట్ర

-మొదటిపేజీ తరువాయి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1,50,000 కోట్ల దోపిడీ కోసమే హైదరాబాద్ ప్రజలను మూసీ వరదలో ముంచారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. మూసీ మనతెలంగాణ/ హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1,50,000 కోట్ల దోపిడీ కోసమే హైదరాబాద్ ప్రజలను మూసీ వరదలో ముంచారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సిఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కిరాతక మనస్తత్వంతోనే వేలాది ప్రజల ఇండ్లు, ఆస్తులు మూసీ వరదలో చిక్కుకున్నాయని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో శనివారం కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. వారికి కెటిఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, సిఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజిబిఎస్‌ను ముంచారని ఆరోపించారు. హైదరాబాద్‌కు వరద ముప్పును తగ్గించేందుకు వందేళ్ల కిందట నిజాం ప్రభుత్వం నిర్మించిన ఉస్మాన్ సాగర్, గండిపేట చెరువులను వాతావరణ శాఖ హెచ్చరికలు రాగానే ఖాళీ చేసి మూసీ వరద నీటిని నిల్వ చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. కానీ, మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో దోపిడీకి పాల్పడేందుకు ఆ ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేయాలన్న దురుద్దేశంతో రేవంత్ రెడ్డి ఆ చెరువులను ఖాళీ చేయించలేదని ఆరోపించారు. అందుకే చరిత్రలో తొలిసారిగా ఇమ్లిబన్ బస్టాండ్‌ను వరద ముంచెత్తిందన్నారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ కొడంగల్ నుంచి పోటీ చేయరు వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయరని కెటిఆర్ ఆరోపించారు. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బిఆర్ఎస్ గెలవాలని పిలుపునిచ్చారు. అనుముల బ్రదర్స్ అరాచకాలపై ఆగ్రహంగా ఉన్న కొడంగల్ ప్రజలు ఎలాగైనా రేవంత్ రెడ్డిని ఓడించాలని కంకణం కట్టుకుని ఉన్నారని అన్నారు. కొడంగల్‌లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించిన రేవంత్ రెడ్డి, రాబోయే ఎన్నికల్లో వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రానికి సిఎం రేవంత్ అయినా కొడంగల్‌కు మాత్రం ఆయన సోదరుడు తిరుపతి రెడ్డియే ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. కనీసం కౌన్సిలర్ కూడా కాని తిరుపతి రెడ్డికి కలెక్టర్లు, ఎస్పీలు వంగి దండాలు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్, రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి మూడేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొడంగల్‌లో స్విచ్ బంద్ చేస్తే ఢిల్లీలో లైట్లు బంద్ అవుతాయని చెప్పారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. స్పందించిన బండారు విజయలక్ష్మి

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆమె పైవిధంగా స్పందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ ఏడాది అక్టోబర్ 3వ తేదీన నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసలు ఈ కార్యక్రమం 2005లో జయగార్డెన్ వేదికగా ప్రారంభమైందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అలా ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎంతో మంది రావడం అదృష్టమన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసిన మొదటి కార్యక్రమం అలాయ్ బలాయ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు పద్మా అవార్డులు సైతం దక్కించుకున్నారన్నారు. తెలంగాణ సంస్కృతికి ఇది కేంద్రంగా ఉంటుందన్నారు. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను అభినందిస్తూ సన్మాన కార్యక్రమం సైతం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మంత్రులు సైతం హాజరవుతారన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులందరికీ ఆహ్వానం అందించామని తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతోపాటు ఆయన కుటుంబం ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పార్టీలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం చాలా ఏళ్లుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది మంది ప్రముఖులు హాజరవుతారన్న సంగతి అందరికి తెలిసిందే.

# విజయ్‌కి షాక్.. హైకోర్టును ఆశ్రయించిన బాధిత కుటుంబాలు

-మొదటిపేజీ తరువాయి: తమిళనాడు రాజకీయ చరిత్రలో అత్యంత విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. తమిళగ వెట్రి కగళం అధినేత విజయ్ కరూర్‌లో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 40 మంది మృతి చెందగా.. 100 మందికి పైగా తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో 48 మంది ఐసియులో ఉన్నారు. అయితే ఈ ఘటన తర్వాత విజయ్‌కి ఊహించని షాక్ తగిలింది. ఈ విషాద ఘటనపై విచారణ పూర్తయ్యే వరకూ విజయ్ నిర్వహించే ర్యాలీలపై నిషేధం విధించాలని కోరుతూ.. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాయి.

– విరాట్ కోహ్లీ ఇన్‌స్టా పోస్ట్.. మొత్తం ఇంటర్నెట్ షేక్..

సామాజిక కార్యకర్త సెంథిల్ కన్నన్ సైతం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కన్నన్ తన పిటిషన్‌లో "ప్రజా భద్రత ప్రమాదంలో పడిన పరిస్థితుల్లో, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(జీవించే హక్కు) అనేది అసెంబ్లీ హక్కు (సమావేశాలు నిర్వహించే హక్కు) కంటే ముఖ్యమైనది అంటే ప్రజల ప్రాణాలు, భద్రత కాపాడటం అత్యవసరం. అందుకే టివికె పార్టీ భవిష్యత్తులో నిర్వహించే ర్యాలీలకు అనుమతి ఇవ్వకుండా నిరోధించాలి" అని కోర్టును కోరారు. దీంతో కోర్టు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టాల్సి ఉంది.

# డ్రగ్స్‌పై నిఘా ఉంచుతాం: వీసీ సజ్జనార్

-మొదటిపేజీతరువాయి: శాంతి భద్రత విషయంలో గతంలో వ్యవహరించినట్లుగానే ముందు ముందు ఉంటానని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా నియమితులైన వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోకి తిరిగి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ సిపీగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం.. తిరిగి తనను ఆ పదవిలో నియమించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే నెంబర్ వన్ కమిషనరేట్‌గా హైదరాబాద్‌ను తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. డ్రగ్స్ నివారణలో ముందు ముందు కఠినంగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకునే వారు, డ్రగ్స్ విక్రయించే వారితోపాటు డ్రగ్స్ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని ప్రకటించారు. ప్రజల కోసమే పని చేస్తాం.. ప్రజల సహకారంతోనే పని చేస్తామని పేర్కొన్నారు. పోలీస్ శాఖను మరింత ఫ్రెండ్లీగా మారుస్తామన్నారు. దేశంలోనే నెంబర్ వన్ పోలీసింగ్ వ్యవస్థను తీర్చిదిద్దడానికి తాను ప్రయత్నిస్తామని చెప్పారు. డ్రగ్స్ నివారణపై ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. ఈ సమస్యను నియంత్రించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. జిహెచ్ఎంసి ఇతర శాఖల ఉన్నతాధికారులను సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్య నియంత్రణ చేస్తామని తెలిపారు. ప్రయాణ సమయాన్ని తగ్గించేలా వాహనదారులకు ట్రాఫిక్ సమస్య నియంత్రిస్తామని చెప్పారు. ఏ శాఖలో ఉన్న తన పని తాను చేస్తానన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అంబర్‌పేటలో సీఎం రేవంత్ పర్యటన.. ఆరు ఎస్టీపీలు ప్రారంభం..

-మొదటిపేజీ తరువాయి: అంబర్‌పేటలో జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అమృత్ 2.0 పథకం కింద జెబర్‌లో మరో 39 ఎస్టీపీ ప్లాంట్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, GHMC మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఆరు ఎస్టీపీలను 332 ఎంఎల్ డీల సామర్థ్యంతో జలమండలి నిర్మించింది. రూ.319.43 కోట్లతో 212 ఎంఎల్ డీ సామర్థ్యంతో అంబర్‌పేట ఎస్టీపీ నిర్మించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే మురుగునీటిని శుద్ధి చేసేలా ప్రభుత్వం ఎస్టీపీలను నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ఎస్టీపీల పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. మొత్తం 45 ఎస్టీపీల నిర్మాణానికి ప్రభుత్వం డీపీఆర్‌లు రూపొందించగా వీటిలో పూర్తయిన ఆరు ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

## తుమ్మిడిహెట్టిపై వచ్చే నెల్లో మహారాష్ట్రకు సీఎం

-మొదటిపేజీ తరువాయి: ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి వీలుగా సమ్మతి కోసం అక్టోబరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో భేటీ కానున్నారు. 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణం వల్ల కలిగే ముంపుపై ఇప్పటికే పుణెలోని కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్) అధ్యయనం నిర్వహించింది. 1,467 ఎకరాలు ఎకరాలు ముంపునకు గురవుతాయని లెక్కతేల్చింది. దాంతో ఆ నివేదిక ఆధారంగా మహారాష్ట్ర సీఎంను కలిసి.. 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సమ్మతి తెలపాలని సీఎం రేవంత్ కోరే అవకాశం ఉంది. 2013 భూసేకరణ చట్టం అనుసరించి నిర్వాసితులకు గరిష్ఠ పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎకరానికి రూ.25 లక్షల దాకా పరిహారానికి ప్రభుత్వం సమ్మతి తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# నేడు బతుకమ్మ కుంటను ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంబర్‌పేట్‌లో పర్యటించనున్నారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు. భారీ వర్షం కారణంగా గత రెండు రోజుల క్రితమే ప్రారంభోత్సవం కావలసిన బతుకమ్మ కుంట వాయిదా పడింది. సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం కానుంది. ఐదు ఎకరాల 15 గుంటల స్థలంలో ఉన్న బతుకమ్మ కుంటకు పునరుజ్జీవం పోసింది హైడ్రా. రూ.7 కోట్ల 40 లక్షలతో సుందరీకరణ చేస్తున్నామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెల్లడించింది. బతుకమ్మ కుంటలో చిల్డ్రన్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, చుట్టూ వాక్ వే ఏర్పాటు చేశారు. అలాగే, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈరోజు పాల్గొననున్నారు. భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో %ఫ్యూచర్%భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. వీటితో పాటు రావిర్యాల నుంచి అమన్‌గల్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

# హాజీపూర్‌లో నకిలీ నోట్ల కలకలం

-మొదటిపేజీ తరువాయి: హాజీపూర్ మండలం గుడిపేటలో నకిలీ నోట్లు కలకలం రేపాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గుడిపేటలో నోట్ల మార్పిడికి పాల్పడ్డారు. దుండగులు నోట్ల మార్పిడి చేస్తున్న సమయంలో వారిపై అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. గుడిపేటలో నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు కారులో నోట్ల మార్పిడి చేస్తుండగా.. ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరుకుని వారిని పట్టుకుని, నిందితుల నుంచి నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నోట్లు చిల్డ్రన్ బ్యాంకు పేరుతో ముద్రించినట్లు గుర్తించామని స్పష్టం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. నిందితులను రిమాండ్‌కు తరలించి విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు ప్రతిభ చాటుతున్నారు: మోడీ

-మొదటిపేజీ తరువాయి: తనను ఉరికంబానికి బదులుగా తూటాలతో చంపాలన్నారు. లతామంగేష్కర్ పాటలు విని అనుభూతి చెందని వారుండరని, ఆమె దేశభక్తి గీతాలు ప్రజలను ప్రేరేపించాయని, భారతీయ సంగీతానికి లతా మంగేష్ విశేష కృషి చేశారని కొనియాడారు. వీర్ సావర్కర్ ద్వారా లతా మంగేష్కర్ ప్రేరణ పొందారని తెలియజేశారు. మంగేష్కర్‌తో తన స్నేహబంధం ఎప్పటికీ చిరస్మరణీయమని, రాఖీ సందర్భంగా లతా మంగేష్కర్ ఏటా తనకు రాఖీ పంపించేవారన్నారు.ఉ

## ఉధృతంగా మూసీ ప్రవాహం.. నిలిచిన రాకపోకలు

-మొదటిపేజీ తరువాయి: ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు సాగించడం కష్టంగా మారింది.మూసారాంబాగ్ బ్రిడ్జి పై ఓవర్ నిర్మాణం చేస్తోండటంతో.. ఓ పక్కగుండా ఉన్న రోడ్డుపై తాత్కాలిక రాకపోకలకు అధికారులు అనుమతించారు. అయితే ఆ రోడ్డు కూడా వర్షపు నీటికి పూర్తిగా దెబ్బతినడంతో మూసివేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ మార్గంలో రాకపోకలు సాగించవద్దని అధికారులు కోరుతున్నారు. ఈ విషయంపై అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతి దివాకర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీర కౌశిక్‌లు ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. బ్రిడ్జికి ఇరువైపులా పోలీసులు బారికేడ్‌లను ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ప్రజలు ఈ మార్గంలోకి రాకుండా బ్రిడ్జికి ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో శాంతించిన మూసీ నది..మరోవైపు.. హైదరాబాద్ నగరంలో శాంతించింది మూసీ నది. మూసీ వరద తీవ్రత తగ్గింది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి అవుట్ ఫ్లో తగ్గుతోంది. ఎగువ నుంచి మూసీకి వస్తున్న ఇన్ ఫ్లో తగ్గడంతో.. అవుట్ ఫ్లో తగ్గింది. ఈ మేరకు జలమండలి అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం దిశగా అడుగులు

-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ప్రతినిధి -సెప్టెంబర్ 28 :-





ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ముఖ్రా బి గ్రామ పంచాయతీ పరిధిలోని రఘు గూడ, మంకు గూడ గ్రామానికి చెందిన సోంరావ్, పరమేష్, శేఖర్, భీంరావ్, సురేష్, రవి, గంగారాం, జంగు బాపు గార్లతో పాటు పలువురు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని వారి వెంటే నడవాలని నిర్ణయించుకున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గులాబీ జెండా విషయం దిశగా అడుగులు వేస్తున్నామని కేసీఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత ప్రజలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, శేఖర్ తదితరులు ఉన్నారు

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి

-షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు:

-మతోన్మాద శక్తులను ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి

-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్

తెలంగాణ పత్రిక-బోథ్ ప్రతినిధి - సెప్టెంబర్ 28 :-




షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ పిలుపునిచ్చారు.షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ ఆదిలాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్యాప్ వద్ద భగత్ సింగ్ విగ్రహం కి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్, మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్, మెస్రం విలాస్, బబ్లూ, మారుతి, హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ టాలెంట్ విజేతలకు బహుమతులు అందజేత

-ఏఐఎస్ఎఫ్ బోథ్ మండల అధ్యక్షుడు మున్సిఫ్

తెలంగాణ పత్రిక-బోథ్ ప్రతినిధి -సెప్టెంబర్ 28 :-



1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 650 మంది విద్యార్థులు డ్రాయింగ్, వ్యాసరచన, గణితం, సామాజిక శాస్త్రం వంటి విభాగాల్లో పాల్గొన్నారు అందులో ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు మెమొంటో లను అందించడం జరిగింది.ఈ రోజు నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆడే గజేందర్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులకుఆడే గజేందర్ చేతుల మీదుగా స్కాలర్షిప్ మరియు బహుమతులు అందించడం జరిగింది. తన ప్రసంగంలో ఆయన, "భగత్‌సింగ్ వంటి మహానుభావుల త్యాగాలను చిన్న వయస్సులోనే తెలుసుకోవడం చాలా అవసరం. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, దేశభక్తిని కూడా నేర్చుకుంటారు" అని అన్నారు. అలాగే విద్యావేత్త రమణ గౌడ్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు. విజేతలకు స్కాలర్‌షిప్‌లు మరియు మెమెంటోలు ప్రదానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పోటీల్లో మరింత శ్రద్ధతో పాల్గొంటామని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం నివాసి కనుకల ఎల్లమ్మ, ఇటీవలే అనారోగ్యం కారణం చేత మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తెలియజేశారు. వారి కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని ధైర్యాన్నిచ్చి, 50 కేజీల బియ్యాన్ని అందజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లెపు నాగరాజు, మండల నాయకులు చాంద్ పాషా, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, బెజ్జం మధుకర్, కురింద కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ, బియ్యం వితరణ





-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం నివాసి కనుకల ఎల్లమ్మ, అదేవిధంగా బొద్రాయి ముస్లింవాడ నివాసి మహమ్మద్ ఖలీల్ లు, వీరిరువురు ఇటీవలే అనారోగ్యం కారణం చేత మృతి చెందగా, వారి స్వగృహాలకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా ఆదుకుంటుందని గుండె ధైర్యాన్నిచ్చి, వారిరువురి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున, రెండు కుటుంబాలకు క్వింటా బియ్యాన్ని అందజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లెపు నాగరాజు, మండల నాయకులు చాంద్ పాషా, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, బెజ్జం మధుకర్, కురింద కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం లో పారిశుధ్యం అస్తవ్యస్తం

వాంకిడి ,సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని సరాండి గ్రామ పంచాయితీ పరిధి లో గల నార్లపూర్ గ్రామం లో పారిశుధ్యం పూర్తి గా లోపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై మురుగు నీరు నిలిచిపోవడం వల్ల దోమల పెరుగుదలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.గ్రామంలో రోడ్డు పక్కన ఉన్నా చెత్తను పారిశుధ్య కార్మికులు తొలగించక పోవడం వలన దుర్వాసన వ్యాపిస్తోంది. పిల్లలు, వృద్ధులు, రాక పోకలలో ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వర్షపు నీరు రోడ్లపైనే నిలిచి ఉండడం తో గ్రామస్తులు మండల కేంద్రానికి చేరుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని శుభ్రత పై చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యం వీడి , గ్రామం లో ఉన్నా సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ఆపద సమయంలో ఆపన్న హస్తం అందించిన ఆటో యూనియన్ సభ్యులు



భిక్నూర్, సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

భిక్నూర్ పట్టణ కేంద్రంలో గత వారం క్రితం ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న బత్తుల నాగరాజు ఆరోగ్యం బాగోలేక మృతి చెందడం జరిగింది. ఆర్థికంగా అన్ని రకాలుగా పెద్ద దెబ్బ తగిలిన అతని కుటుంబానికి సిద్ధరమేశ్వర ఆటో యూనియన్ సభ్యులు అండగా నిలిచారు. యూనియన్ తరపున 21,000/- రూపాయలు సహాయం అందించి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఎంతో కలివిడిగా ఉండే తమ సభ్యుడు స్నేహితుడు తమ మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమణి ఆ కుటుంబానికి పుడ్చలేని లోటు అని తెలిపారు. నాగరాజుతో గల బంధాన్ని గుర్తు చేసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారికి తోడుగా లక్ష్మి రైస్ మిల్ వారు 25 కిలోల ధాన్యం బస్తా అందించారు..

# వర్ధన్నపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్లో రూ. 30 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.v సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలా నిర్మాణానికి ఆయన శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఇచ్చిన హామీ మేరకు ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి బోనాల జాతర

లక్ష్మణచందా మండల్ రిపోర్టర్ సెప్టెంబర్ 28( తెలంగాణ పత్రిక)



నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యా గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నర్సాపూర్ డబ్ల్యా గ్రామంలో ఏర్పాటు చేసుకున్న దుర్గమ్మకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ప్రతిరోజు అమ్మవారికి రోజుకో రూపంలో అమ్మవారి నీ అలంకరిస్తూ మనీ దుర్గామాత కమిటీ సభ్యులు తెలుపడం జరిగింది ప్రత్యేక పూజలు జరిపిస్తామని అదేవిధంగా ఆదివారం ఏడవ రోజున శ్రీ మహా చండి దేవీ రూపంలో అలంకరించారు అలంకరించిన అనంతరం గ్రామంలో ఉన్న మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు పెద్ద ఎత్తున సమర్పించడం జరిగింది దానితో పాటుగా ఆటపాటలతో డప్పు వాయిద్యాలతో డీజే చప్పులతో కోలాటాలతో అమ్మవారి బోనాలని ఊరేగించారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ సభ్యులు అదేవిధంగా విడిసి పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దుర్గాదేవి మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ





కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28

కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలోని దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి కమిటీ సభ్యులు మహా అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది అన్న ప్రసాదానికి వచ్చిన భక్తులు ముందుగా దుర్గా దేవి నీ దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది వచ్చిన భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు దగ్గరగా ఉండి చూసుకోవడం జరిగింది కార్యక్రమంలో మహిళా మణులు ఉత్సాహంగా పాల్గొని వంటలు వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో దుర్గా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, నాయకులు,కుల సంఘాల పెద్ద మనుషులు, యువకులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# స్థానిక సంస్థల సమరానికి సై ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 రఘునాధపాలెం)



ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం. తెలంగాణ రాష్ట్రం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు కావడంతో రఘునాధపాలెం మండలం వారిగా 37 ఎంపీటీసీ స్థానాలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో మండలంలో ఎంపీటీసీలు రిజర్వేషన్ వెల్లడించడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది అధికార ప్రతిపక్ష పార్టీలు సై అంటే సై అంటున్న గ్రామాలలో ఎలక్షన్ బరిలోకి దిగడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం నెలకొంది.

## ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేత అల్లూరి రామరాజు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలోని రిక్రియేషన్ క్లబ్ లో రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ను భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కి బాత్ ప్రసంగం లక్ష్మణ్ తో కలసి రామరాజు వీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డాక్టర్ కొరదాల నరేష్, వీరమల్ల కేశవరావు, ఎల్.నరేందర్ రెడ్డి, యర్రదొడ్డి భాస్కర్ రెడ్డి, వేణు ప్రభృతులతో కలిసి రామరాజు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో దేశం అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ తన రాజకీయ చతురతతో విశ్వగురులా ప్రపంచ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని, భారతదేశం కీర్తిప్రతిష్టలను ప్రపంచం నలుమూలలా చాటిచెబుతున్నారని కితాబిచ్చారు. దేశ పౌరులందరూ ప్రధాని మోడీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలకనగర్ ఉప్పల్ డివిజన్ లలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిలకనగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నగర్ కాలనీ ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన మండపం ల లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను ప్రోత్సాహిద్దాం







– బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (తెలంగాణ పత్రిక)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 126వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిజామాబాద్ లోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంఠేశ్వర్ మండల బిజెపి నాయకులతో కలిసి బీజేపీ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా వీక్షించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దన్ పాల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీని ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్థావించడం జరిగిందన్నారు.. దేశ ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునిచ్చారని అందరూ పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశీయ ఉత్పత్తులను ప్రోత్సాహిస్తూ సహకారం అందించడం జరుగుతుందని చెప్పారు. భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్న ప్రతిభను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునేలా ఎదగడం గర్వకారణం అన్నారు.. నావి, ఎయిర్, రక్షణ రంగాలతో పాటు గ్రామీణ స్థాయి మహిళలు సైతం చిన్న, చిన్న కుటీర పరిశ్రమలతో అభివృద్ధిని సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ సేవలను ప్రధాని గుర్తు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.. డా. కేశవ బలిరామ్ హెగ్డేవర్, గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయంసేవకులు పని చేయడం జరుగుతుందని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను ఆయన గొప్పతనాన్ని వాల్మీకి రాసిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అయోధ్య రామ మందిర పునః నిర్మాణంతో హిందువులు చిరకాల స్వప్నం నెరవేరిందని గుర్తు చేసారు. దేవి నవరాత్రులు, దీపావళి కానుకగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా జీ ఎస్ టి తగ్గింపులు చేసారని అన్నారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరటను ఇచ్చే విదంగా ఉందన్నారు. ప్రముఖ లలిత కళ రంగాలలో పేరు పొందిన వారికీ ప్రోత్సాహంగా పద్మశ్రీతో గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రముఖ గాయిని లత మంగేష్ గారికీ నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల లక్ష్మీనారాయణ, జిల్లా సెక్రెటరీ జ్యోతి, మండల అధ్యక్షులు శక్తి కేంద్ర చార్జిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఇల్లందకుంటలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం

–30కోట్ల లోన్ బడ్జెట్ పై సంబరాలు

హుజురాబాద్,సెప్టెంబర్28 (తెలంగాణ పత్రిక)



ఇల్లందకుంట మండల కేంద్రంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రఫీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించారు. నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు రఫీ మాట్లాడుతూ... 75 ఏళ్ళలో నూర్ భాషా దూదేకుల కులస్తుల అభివృద్ధి కోసం ఎన్ని ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు మారిన ఎవరు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని మొదటిసారి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 30కోట్ల లోన్ బడ్జెట్ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులకు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.. మైనార్టీ ముస్లింలలో నూర్ భాషా దూదేకుల కులంలో అభివృద్ధికి నోచుకోక బేకరీలలో, సైకిల్ షాపులలో, బొంతలు కొట్టుకుంటూ, బ్యాండ్ మేళం వాయించు కుంటు తమ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి తమ కుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ నీకు కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు కృషిచేసిన ముఖ్యమంత్రి కి ఇతర మంత్రులకు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా నూర్ భాషా దూదేకుల కులస్తులకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ పెద్ది కుమార్ హాజరై మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ని ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాలు ఎలక్ట్రికల్ స్కూటీలు వితంతువులకు ఒంటరి మహిళలకు లోన్ సౌకర్యాన్ని కల్పిస్తూ బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఖబస్తాన్ అధ్యక్షుడు హుస్సేన్, నూర్ బాషా దూదేకుల కుల సంఘ రాష్ట్ర నాయకులు అన్వర్ బాబు, లాల్ మమ్మద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అ్గర్ పాషా, సిరిసేడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు గఫూర్,అబ్బాస్,అలి, అబుల్ గని, సర్దర్,కలిల్, హకీమ్ పాషా,మాంసబ్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జాపూర్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట,సెప్టెంబర్ 28,(తెలంగాణ పత్రిక )





మహారాష్ట్రలోని శ్రీ తుల్జాపూర్ గ్రామం నందు స్వయంబుగా వెలిసిన శ్రీ తుల్జా భవాని దేవి నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులుమామిడి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, దీక్ష సంకల్పము, గోందాలము, స్పర్శ దర్శనము, జోగు వంటి కార్యక్రమాలను ఆలయ పురోహితులు పండిత్ రోహిత్ కదం పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇక్కడి అమ్మ వారు స్వయంబుశక్తి స్వరూపిణి అని, ప్రజల సంక్షేమం కొరకు, ప్రజల కష్టాలను తీరుస్తూ, కోరిన వారికి కొంగు బంగారమై భక్తుల కోరిన కోరికలు నెరవేరుస్తున్నటు వంటి మహా శక్తి అమ్మవారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తదుపరి తన మాతృమూర్తి అయిన క్రీ. శే. పులిమామిడి బాగమ్మ గారి జ్ఞాపకార్థం భక్తులందరికి మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని తన సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, తనయుడు మనోజ్ మరియు పి. ఎం. ఆర్ యువసేన సభ్యులతో కలిసి నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో తాలెల్మ రాము, రాణి, చంద్రశేఖర్, అఖిల్, పరమేష్, విగ్నేష్, సంజయ్, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మృతుని, బాధితుల కుటుంబాలకు పరామర్శ, బియ్యం అందజేత

–గూడూరు మేజర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్

పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధి బొద్రాయి ముస్లింవాడ నివాసి, మహ్మద్ ఖలీల్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా, వారి స్వగృహానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్నిచ్చి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, గూడూరు మేజర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్. తదానంతరం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అదేవిధంగా వదిన పెల్లి కోటేష్ గుప్త అమ్మ భాగ్యమ్మ ప్రమాదవశాత్తు కింద పడిపోయి కాలు విరగిన బాధితురాలని, అదేవిధంగా గొల్లగూడెం నివాసం ఫిరాల కొమురమ్మ ఆపరేషన్ జరిగి, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాల్లను కూడా నూనావత రమేష్ నాయక్ పరామర్శించారు. వారితో పాటు మండలసీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోర కుమారస్వామి, ఎండి. ఖదీర్ పాషా, మాజీ వార్డ సభ్యుడు హెచ్. శివ, గోపగాని యాదగిరి, మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ ఎండి. రహీం, గొడుగు మునేష్, బండారి యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ పర్యవేక్షణలో బాలసముద్రంలోని పెట్ పార్క్ లో డాగ్స్ బ్రీడర్స్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28

అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ రేబిస్ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ రేబిస్ వ్యాక్సిన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రజలలో పశుప్రేమ మరియు పశు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధులపై



ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా




ప్రతినిధులు, పార్టీనాయకులు,అధికారులు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# లింగంపల్లి నగర రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) విజయదశమి ఉత్సవం గుల్మొహర్ బస్తీలో

-ఘనంగా జరిగింది..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 28,(తెలంగాణ పత్రిక)

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) విజయదశమి ఉత్సవం లింగంపల్లి నగర లోని గుల్మొహర్ బస్తీలో (ఆదివారం) రోజు ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమంలో డాక్టర్, కే ఎస్ ఎన్ నిఖిలేశ్, ముఖ్య అతిథిగా, హెచ్ మోహన్ కుమార్, ముఖ్య వక్తగా పాల్గొన్నారు, అనేక మంది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయం సేవకులు పూర్ణ గణవేష్ (ఫుల్ యూనిఫారం) ధరించి పాల్గొన్నారు. కార్యక్రమంలో శక్తిని ఆరాధిస్తూ ఆయుధ పూజ చేయటం జరిగింది. భరతమాతను ఆరాధిస్తూ ఏకాత్మతా స్తోత్రం అందరూ కలిసి పఠించటం జరిగింది. ప్రేరణాదాయకమైన అమృతవచనం, శత వసంతాలు జరుపుకున్న సంఘ గీతాన్ని ఆలపించటం జరిగింది. వక్త మాట్లాడుతూ "అధర్మంపై ధర్మం



యొక్క విజయం విజయదశమి. 1925 వ సంవత్సరం విజయదశమి రోజు ప్రారంభించబడ్డ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనేక అవరోధాలను అధిగమించి, ఎన్నో విజయాలను సాధించి ఈ 2025 వ సంవత్సరం విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ లోని హిందువులు భారతదేశానికి చేరుకోవటంలో సహాయం చెయ్యటం, దేశ సంస్కృతికి చిహ్నమైన రామజన్మభూమి ఆలయ నిర్మాణం, కన్యాకుమారిలో వివేకానంద స్మారక నిర్మాణం,



ప్రకృతి విపత్తులైన దివిసీమ ఉప్పెన, కరోనా సమయాలలో ప్రజలకు అండగా ఉండటం, వ్యక్తి నిర్మాణం ద్వారా ప్రజలలో దేశభక్తిని పెంచటం వంటివి ఆర్ ఎస్ ఎస్ విజయాలలో కొన్ని. ప్రజలు విలువలతో కూడిన జీవనాన్ని సాగించాలని పంచపరివర్తన్ పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రబోధన, సామజిక సమరసత, స్వదేశీ మరియు పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాటించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్దేశించింది అన్నారు..

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గుగ్గులోత్ లచ్చిరాం

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఏన్కూర్ మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గుగ్గులోత్ లచ్చిరాం నాయక్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్ గా మల్కం గంగులు నియమితులయ్యారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ సెక్రటరీ చైర్మన్గా గా నియామకం పత్రంపై సంతకం చేయించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వ్యవసాయ మార్కెట్ కమిటీ రఘునందన్ రావు నుండి ఉత్తర్వులు అందాయి.



మార్కెట్ అభివృద్ధి లక్ష్యంగా తను పనిచేస్తానని ఈ సందర్భంగా లచ్చిరాం నాయక్ తెలియజేశారు. తణుకు మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ జిల్లా మంత్రివర్యులకు, మండల కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, స్వర్ణ నరేందర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల కృష్ణ ప్రసాద్ , లచ్చిరాం నాయక్ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కాశిమళ్ళ వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) ప్రమాణ స్వీకారం

సెప్టెంబర్ 28 కొనిజర్ల తెలంగాణ పత్రిక

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కొనిజర్ల వాస్తవ్యులు కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో కాశిమళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు డిసిసి అధ్యక్షులు వాళ్ల దుర్గ ప్రసాద్,



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి, కొనిజర్ల మాజీ సర్పంచ్ ఎల్డిఎం కన్వీనర్ సూరంపల్లి రామారావు లకు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బోల్ల గంగారావు చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, కొనకంచి మోషే, తదితరులు పాల్గొన్నారు



# బతుకమ్మ ఆట-పాట తెలంగాణ సంస్కృతి

-టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ : సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

బతుకమ్మ ఆటపాట తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని గోపిరెడ్డి నగర్ లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి మొదటి ప్రాధాన్యతగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.



ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. ప్రతి మహిళ బతుకమ్మ స్ఫూర్తితో తమ లక్ష్యాలను చేరుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, న్యాయవాది కొండల్ రెడ్డి, వీరారెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర్లు వెంకటరెడ్డి, రామారావు, సాయి కృష్ణమాచారి, రవీందర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, చింతకుంట్ల మంగమణి, బెంగళూరు హైకోర్టు అడ్వకేట్ పద్మ, లలితా దేవి, లింగమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

(తెలంగాణ పత్రిక రేగోడు సెప్టెంబర్ 28)

మండల కేంద్రమైన రేగోడు లోని దుర్గమ్మ ఆలయం వద్ద ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రుల సందర్భంగా వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా ఆదివారం దుర్గామాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లేటి అపర్ణ శ్రీధర్ గుప్తా ,వినయ్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప, నాయకులు చక్రపాణి, అందోల్ సంగమేశ్వర్, జూనియర్ అసిస్టెంట్ కొలిశెల్మ చంద్రశేఖర్, విలేఖరి చంద్రమోహన్, రేగోడు మాజీ ఉపసర్పంచ్ తూర్పు మానేయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి పూజలు నిర్వహించిన ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని వి.పి.నగర్ లో టీం బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో, దత్తాత్రేయకాలనీలోని దేవి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో, దేవి నవరాత్రి ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ, అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృపకటాక్షంతో తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని సతీష్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నిజాంబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం బోధన్ మండలం హంగర్గ గ్రామ ప్రజలను ఆర్టిసి బస్సుల ద్వారా బోధన్ కి వారి బంధువుల వద్దకు పంపడం జరిగింది



తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్. 28.

నిజాంబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మరియు సబ్ కలెక్టర్ఆదేశాల మేరకు బోధన్ మండలం హంగర్గ గ్రామం గ్రామంలోని ప్రజలను మంజీర



నది పరివాహక ప్రాంతంలోని నివాసం ఉంటున్న వారందరినీ ఆదివారం ఉదయం తెల్లవారుజామున నుంచి పునర్వాస కేంద్రాలకు తరలిస్తున్నారు తెలంగాణలో భారీ వర్షం కారణంగా మంజీరా నది ఉధృతి గోదావరి బ్యాక్ వాటర్ గ్రామంలోకి నీరు చేరడంతో బోధన్ మండల తాసిల్దార్ విట్టల్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు హంగర్గా గ్రామ ప్రజలను తరలించడానికి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాట్లు చేశారు బాధితులను వారి బంధువుల ఇండ్లకు లేదా సురక్షితమైన ప్రాంతాలకు తరలిస్తున్నారు రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ సిబ్బంది ఈ గ్రామ ప్రజలను సురక్షితంగా తరలించారు.

# పశుసంవర్ధక శాఖలో బతుకమ్మ సంబరాలు



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో నేడు ఏడవ రోజు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ కలిసి బతుకమ్మ పూజలు, ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి. పురంధర్, పశు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం. రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులు డా. ఎ. హరీష్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా ఆఫీసర్లు డా. శ్రీరమణి, డా. అరుణ, పశువైద్యులు డా. రాకేష్, డా. రఘుపతి, డా. రాజు, డా. స్వాతిలత, డా. సమీరా, జిఒఎం స్వర్ణలత, పేరా సిబ్బంది, నాలుగవ తరగతి ఉద్యోగులు, మినిస్ట్రీయల్ సిబ్బంది తదితరులు బతుకమ్మ పూజలో పాల్గొని ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. సాంప్రదాయ వేషధారణలో మహిళలు పాడిన బతుకమ్మ పాటలు, ఆడిన ఆటలు అందరినీ అలరించాయి. ఉద్యోగులు ఐకమత్యం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ఈ వేడుకలు నిర్వహించుకోవడం విశేషం.

## సోనీ మొబైల్స్ షాప్ ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 28:

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో వడ్డె రమేష్ నూతన సోనీ మొబైల్ షాప్ ను మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. వడ్డే రమేష్ బ్రదర్స్ కు శుభాకాంక్షలు తెలిపి, యువత కూడా గవర్నమెంటు జాబులు అనకుండా వ్యాపారాల్లోకి కూడా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనం రాములు టౌన్ అధ్యక్షులు దిలీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీసాయినాథ్ వైస్ చైర్మన్ కర్రే స్వామి ఎల్లారెడ్డి గోపిబాబు జగన్నాథం నాయుడు ముఖ్య నాయకులు వడ్డే ఈశ్వర్ రాజశేఖర్ విశ్వరూపం శంకర్ నాయుడు వెంకటయ్యపృథ్వీరాజ్ వెంకటేష్ మధు రామచంద్రయ్య మజీద్ వీరస్వామి వీరబోజ సాయిరెడ్డి బలరాం సీను శాంతన్న మన్యం శరత్ బాబు రాములు వేణు శేఖర్ గౌడ్ శివశంకర్ గౌడ్ నరేష్ శేఖరాచారి చెన్నయ్య నగేష్ మోహన్ నాగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గోల్డ్ బాలస్వామి గొల్ల బాలస్వామి బాలగౌడ్ రమేష్ అఖిల్ భారతి వసంత్ సంతోష్ నరేందర్ తోకల అంజి వేణు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పెద్ద ఈర్లపూడిలో స్వర్గీయ శ్రావణం వీరమ్మకు ఘన నివాళులు



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పెద్ద ఈర్లపూడి వాస్తవ్యులు శ్రావణం వీరమ్మ ఈనెల 16వతేదీన దివంగతులయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం ఆమె స్వగృహంలో కుటుంబ సభ్యులు దశదిన కర్మకాండ ఏర్పాటు చేశారు.ఈ కార్యానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, సంఘం ప్రముఖులు మెంతుల శ్రీశైలం,ముత్యం ఉప్పల్ రావు,ఆకుల సురేష్,మాదురి చంద్రశేఖర్,మాదురి సైదారావు,సుంకర పుల్లారావు,చల్లమళ్ల రామారావు,వుప్పుల శ్రీను,సోమారపు సుధీర్,బాసర నాగరాజు,లేడెబోయిన జలంధర్,పాలపు సైదులు,లేడెబోయిన నాగేశ్వరరావు, పగడాల మోహన్ రావు తదితరులు వీరమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే, వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## వరదల్లో చిక్కుకున్న 40 మందిని కాపాడిన రెవెన్యూ సిబ్బంది



సంగారెడ్డి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తుగురుపల్లి చెరువు పొంగిపొరడంతో శనివారం నుంచి అతి భారీ వర్షాల కారణంగా కొండాపూర్ చెరువు నిండి అలుగు పారడంతో గ్రామానికి అవతలి వైపుకు ఉన్న 45 మంది గ్రామస్తులు పనుల నిమిత్తం పోయి వరదల్లో చిక్కుకున్నారు. సమాచారం అందించిన వెంటనే రెవెన్యూ సిబ్బంది స్పందించి, బోట్ల సాయంతో 45 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. రెండు రోజులుగా గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ఎవరు పట్టించుకునే నాథుడు లేరని తొగరుపల్లి వాసులు చెబుతున్నారు. ఇట్లాంటప్పుడు కరెంటులు ఏం చేస్తున్నారని ఊరు ప్రజలందరూ దుమ్మెత్తి పోస్తున్నారు. అసలు వర్షాకాలం చలిగా ఉంటుంది కరెంట్ లేకపోతే మరి ఇబ్బంది ఉంటుందని వారు మండిపడ్డారు. తొందరగా మరమ్మత్తులు చేసి మాకు కరెంటు వచ్చే ప్రయత్నం చేయాలని రెవెన్యూ సిబ్బందికి వారు సూచించారు.

## జూపెడ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల భాగంగా ఈరోజు ఆరవ రోజు కావటంతో కాత్యాయనీ దేవి అలంకరణలో భక్తులు ఘనంగా ప్రత్యేకమైన కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు అమ్మవారికి ఒక ప్రత్యేక అవతారంలో అలంకరణలతో పూజిస్తారు ఈరోజు అలంకరణలో భాగంగా పసుపు కుంకుమ పూలతో అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దినారు..అమ్మవారి ముఖ చంద్రికను మరింత ఆకర్షణయంగా చూపించేలా రత్నాల కిరీటం అలంకరించినారు.వెండి వాహనం బంగారు ఆభరణాలు పట్టు వస్త్రాలు ధరింపజేసి మహిమాన్వితంగా తీర్చిదిద్దారు.ప్రత్యేకంగా ఈరోజు పసుపు గన్నెలుపూలమాలతో శోభను పెంచారు. భక్తులు సమర్పించిన తాజా గులాబీ జాజి, గన్నేరు



బంతి పూలతో అమ్మవారి మండపం సువాసనలతో నిండిపోయింది. శనివారం అలంకరణలో శక్తి ఐశ్వర్యం శాంతియులకు ప్రతీకగా అమ్మవారిని సిద్ధింపజేశారు. పసుపు రంగు సౌభాగ్యం ఆరోగ్యం శుభ ఫలితాలను సూచిస్తుంది. భక్తులు ఈరోజు అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా ఆరోగ్యం కుటుంబం శ్రేయస్సు ఆర్థిక అభివృద్ధి కలుగుతుందని నమ్మకం. అందుకనే ఆరవ రోజు అమ్మవారిని కాత్యాయనీ దేవి అలంకరణలో అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించి సిరిసంపదలను



ఇయ్యమని కోరుతారు భక్తులుకార్యక్రమంలో తిప్పారెడ్డి కృష్ణారెడ్డి విజయ దంపతులు బో ల్లికొండ వెంకన్న మంగతాయి దంపతులు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి వనవాసం జ్యోతి తిప్పారెడ్డి స్వాతి కోలా ఉప్పమ్మ దోనెపల్లి సుమలత దోనెపల్లి సంపతి గడ్డం సులోచన బుద్ధ వెంకటలక్ష్మి తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పండగ పూట కూడా పారిశుద్ధ్య కార్మికులు పస్తులేనా?

వాంకిడి,సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):-

గ్రామంలో అందరి కంటే ముందే నిద్ర లేచి, వీధులు ,రోడ్లు ఊడ్చి చెత్తను తొలాగించి, గ్రామాన్ని శుభ్రం గా ఉంచి గ్రామ వాసులకు రోగాలు రాకుండా చేసే పారిశుద్ధ్య కార్మికులు గత నెలల నుంచి జీతాలు రాక దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు గత మూడు నెలలుగా జీతాలు అందక తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చిన్న జీతాలు కూడా రాక కుటుంబ పోషణ కష్టంగా మారిందని, విద్య, వైద్యం, అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని



వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలడిగితే వచ్చినప్పుడు ఇస్తాం అంటూ కార్యదర్శి చెబుతున్నారని కార్మికులు అన్నారు .పండుగ సమయంలో అందరూ సంబరాల్లో మునిగి ఉండగా, తమకైతే రోజువారీ ఖర్చులు కూడా భరించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.



సంబంధిత అధికారులు వెంటనే జీతాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి

-పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు ముదుగంటి జితేందర్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు,అత్యంత ప్రభావశీలి అయిన విప్లవకారుడు భగత్ సింగ్ కి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ యువతలో చైతన్యం నింపి జాతీయ ఉద్యమానికి ఉత్తేజితులను చేసిన యోధుడు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిన కుటుంబంలో జన్మించాడు దేశ స్వాతంత్రం కోసం చిన్నతనంలోనే తన ప్రాణాలను



త్యాగం చేశాడు. అందరి యువకుల్లా పెళ్లి చేసుకొని జీవితాన్ని గడపాల్సిన వయసులో పరాధీనమైన తన మాతృభూమి విముక్తికై ప్రాణాలోడ్డిన త్యాగశీలి. క్షమాపణ కోరితే ఉరిశిక్ష రద్దయ్యే అవకాశం ఉన్నప్పటికీ నిరాకరించి మరణాన్ని చిరునవ్వుతో ఆహ్వానించిన గొప్ప దేశ భక్తుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, గాజుల నగేష్, వేముల పొచ్చామల్లు, వేముల దేవారజం, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, కృష్ణ, బోందుకురి శ్రీనివాస్ , పరంకుషం నరేందర్, చంద్రశేఖర్, కొత్తాకొండ బలన్న, నాయిని సంజీవ్ మరియు భగత్ సింగ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మేలుకో... నీ గ్రామాన్ని ఏలుకో..!

-వంశపారంపర్య రాజకీయాలకు స్వస్తి పలుకు.
-ఉద్యోగం కోసం కాదు నీ వేట... పాలకుడిగా ఎదుగు.
-జీరో బడ్జెట్ పాలిటిక్స్ కి నాంది పలుకు
-ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్ యువతకు పిలుపు.

హుజురాబాద్ సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

శనివారం ప్రకటించినటువంటి స్థానిక సంస్థల రిజర్వేషన్స్ ప్రక్రియలో భాగంగా రానున్న ఎన్నికల్లో చదువుకున్న యువత రాజకీయాల్లో పాల్గొని వార్డు మెంబర్లుగా సర్పంచులు గా ఎంపిటిసిలుగా జడ్పిటిసిలుగా గెలుపొంది మీ గ్రామాలకు సేవ చేయాలని ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్ యువతకు పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పరిస్థితులలో చదువుకున్న యువత ఉద్యోగాల వేటలో ఉంటే చదువురాని వారు రాజకీయాలు



చేస్తున్నారని, డిగ్రీలు పీజీలు చదివి చిన్నాచితక ఉద్యోగాల కోసం లీడర్ ల ఇంటి చుట్టూ తిరిగి చివరికి నిరుద్యోగిగా రోడ్ల వెంబడి తిరుగుతూ తల్లిదండ్రులకు భారం అవుతూ వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చదువుకున్న యువకుడు ఉద్యోగానికే కాదు రాజకీయాలు చేసి కూడా సేవ చేయొచ్చు అనేటువంటి ఉద్దేశంతోటి ప్రస్తుతం ఉన్నటువంటి స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎవరి స్థాయిని బట్టి వారు ఆయా గ్రామాల్లో నిలబడి గ్రామంలో ఉన్నటువంటి యువతనంత ఏకం చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపాడు. ఓ యువత మేలుకో నీ గ్రామాన్ని ఏలుకో అంటూ వంశపారంపర్య రాజకీయాలకు స్వస్తి ఫలకాలనీ దానికి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ నుండే నాంది పలకాలని, జీరో బడ్జెట్ పాలిటిక్స్ కి శ్రీకారం చుట్టాలని యువతకు పిలుపునిచ్చాడు.

## మంగళపర్తి లో భారీ వర్షానికి కూలిన పురాతన బురుజు

-కూలిపోయిన పెంకుటిన్లు తప్పిన ప్రాణహాని
రెండులక్షల ఆస్తి నష్టం

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,28(తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంలో శనివారం కురిసిన భారీ వర్షానికి గ్రామ మధ్యలో గల పురాతన పురాతన బురుజు కూలిపోవడంతో రెండు నివాస గృహాలు ధ్వంసం అయ్యాయి. గ్రామానికి చెందిన కలక్కుంటా నర్సింలు,సత్యనారాయణ నివాస గృహాలు బురూజు పక్కనున్నాయి.కురిసిన వర్షానికి బురుజు కూలిపోయి రాళ్లు ఇండ్లపై పడడంతో గృహాలు కూలిపోయాయి. పిల్లలు ఎవరు లేకపోవడంతో



ప్రాణహాని తప్పింది. సుమారు రెండు లక్షల రూపాయలకు తమకు నష్టం వాటిలినట్లు నర్సింలు సత్యనారాయణ తెలిపారు. గ్రామంలో బురుజు ను పునర్మించాలని గ్రామస్తులు తెలిపారు.



# వైద్యుల నిర్లక్ష్యంతో బాలిక మృతి - స్థానికంగా కలకలం

-వైద్యులు సకాలంలో వైద్యం అందించకపోవడంతో బాలిక మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపణ

-ఆస్పత్రి ముందు పార్కింగ్ స్థలం లేకున్నా పర్మిషన్లు ఇస్తున్న ప్రభుత్వ అధికారులు

-సరైన వసతులు లేని ప్రవేట్ హాస్పిటల్స్'లో మెరుగైన వైద్యం ఆశించడం ప్రజల తప్పే అంటారా?

-ప్రవేట్ హాస్పిటల్ లో వైద్యం వికటించి మరణిస్తే సెటిల్మెంట్లతో సరిపెడుతున్న నాయకులు




తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 28 పెబ్బేరు పట్టణ కేంద్రం:

స్థానికంగా చోటుచేసుకున్న హృదయ విదారక ఘటనలో, వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి కుటుంబ సభ్యులు, తెలిపిన వివరాల ప్రకారం వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన శిరీష, రాముడు దంపతుల కూతురు రమ్య(05) స.రాలు ఆదివారం ఉదయం కడుపు నొపితో బాధపడుతున్న బాలికను తల్లిదండ్రులు పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు సరైన సమయంలో చికిత్స ప్రారంభించకపోవడం, పరీక్షలు ఆలస్యంగా చేయడం వల్ల పరిస్థితి విషమించి బాలిక ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సరైన వైద్యం అందించక ప్రాణాలు పోయినా బాలికను వైద్యుడు ఉచిత సలహాలు ఇచ్చి మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ వెళ్లాలని తల్లిదండ్రులకు సూచించాడు. అక్కడి నుంచి మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలిక మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆసుపత్రి ఎదుట ఉద్రిక్తత నెలకొంది. బంధువులు, స్థానికులు ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబడుతూ న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. వైద్యులు సమయానికి జాగ్రత్తలు తీసుకుని ఉంటే మా బిడ్డ బతికేది. డబ్బులు తీసుకోవడంలో ఆసుపత్రి ముందుండగా, చికిత్స ఇవ్వడంలో వెనకబడ్డారు అని బాలిక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రవేట్ ఆస్పత్రులలో వైద్యం వికటించి మనసులు మరణిస్తే సెటిల్మెంట్లకు తెర లేపుతున్న నాయకులు, పెద్దలు, బాధితులకు డబ్బు ఆశ చూపి కేసులు కాకుండా చూసుకునే బాధ్యత వారిదే, వారి అండ చూసుకొని రెచ్చిపోతున్న ప్రవేట్ ఆసుపత్రి వైద్యులు. ఈ సంఘటనలో నాయకులు పెద్దలు రంగ ప్రవేశం చేసి బాధితులకు రెండు లక్షల రూపాయలు ఇచ్చారని స్థానిక సమాచారం. ప్రైవేట్ ఆసుపత్రులు డబ్బుల కోసం మాత్రమే కాకుండా రోగుల ప్రాణాలను కాపాడే బాధ్యతను గుర్తించాలి అని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఖమ్మం జిల్లా BRS పార్టీ కార్యాలయం,తెలంగాణ భవన్







-ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, MLC తాతా మధుసూదన్ గారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా BRS పార్టీ కార్యాలయంలో ఘనంగా కొనసాగుతున్న 7వ రోజు వేపాకుల బతుకమ్మ వేడుకలు..

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

వేపాకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన MLC , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు డా. బానోత్ చంద్రావతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గార్లు హాజరైన మహిళలకు బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు బిచ్చల తీన్మార్ రావ్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, బెల్లం ఉమా, పగడాల నాగరాజు, వాచేపల్లి లక్ష్మారెడ్డి, ముదిగొండ మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకట్, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, రుద్రగాని శ్రీదేవి, నాయకులు రెడ్డిమల్ల సత్యనారాయణ రెడ్డి, బుర్రి వెంకట, సద్దాం షేక్, బిక్షం, శంకర్, వెంకట్, కోడిరెక్క ఫ్రాన్సిస్, పిట్టల తిరుమల్, షారుక్ అరాఫత్, వాసిరెడ్డి భారతీ, కోడె బాబు, గురుమూర్తి, ధనియాకుల వీరస్వామి, నాగరాజు, నెమలి కిషోర్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, , ఈధుల రాజేష్,దరిపెల్లి వీరబాబు మరియు కుమారీ, రమాదేవి, కోటేష్ , నాగేశ్వర రావు, నాగుల్ మీరా మరియు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన..ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ గుండమ్మ చెరువుపై జరుగుతున్న బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలకు సంబంధించి పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు పై గత ఎన్నో సంవత్సరాలుగా పట్టణ మహిళ సోదరీమణులు పట్టణ వాసులు తమ వాడలల్లో ఎంతో భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సవాల నడుమ బతుకమ్మ ఆడుకొని అనంతరం ఎల్లమ్మ చెరువులో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుందని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పురపాలక సంఘం కమిషనర్ ఆకుల వెంకటేష్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, లైటింగ్స్,సౌండ్ సిస్టం,తదితర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అదే విధంగా పెద్దపల్లి పట్టణంలోని అన్ని కూడలల్లో విద్యుత్ దీపాల అలంకరణతో పట్టణాన్ని సుందరికరంగా అలంకరించడం జరిగిందని పోలీసు వారి తరూపున కూడా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే అక్టోబర్ 2న దసరా పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు మున్సిపల్ వారికి పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా కోరడం జరుగుతుందని అలాగే పెద్దపల్లి పట్టణ నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తుగా సద్దుల బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,ఏ. ఈ. సతీష్,ఎస్. ఐ. లక్ష్మణ్ రావు మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సినీ లెజెండ్ పైడి జైరాజ్ 116వ జయంతి ఉత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )





ఉప్పల్ పంజల జైహింద్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన పైడి జయరాజు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పైడి జయరాజు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ అనంతరం బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కరీంనగర్ ముద్దు బిడ్డ సినీ లెజెండ్ 100 కు పైగా సినిమాలో హీరో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత జయంతి ఉత్సవాలను పంజాల జైహింద్ గౌడ్ (జై తెలంగాణ ఫిలిం జేఏసీ ) ఆధ్వర్యంలో 16 సంవత్సరాల నుండి పైడి జైరాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైడి జైరాజ్ జయంతి అధికారికంగా నిర్వహించాలి జైరాజ్ విగ్రహం ట్యాంక్ బండ్, ఫిలింనగర్ లో ప్రతిష్టించాలి. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక థియేటర్ నిర్మాణం చేయాలి 50 రూపాయల టికెట్ పెట్టాలి, దీని ద్వారా సినిమా ఇండస్ట్రీని నమ్ముకున్న వారికి సినీ కార్మికులకు జీవన ఉపాధి లభిస్తుంది. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ఈ కార్యక్రమంలో పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ తెలంగాణ సినిమా వేదిక అధ్యక్షుడు ప్రఫుల్ రామ్ రెడ్డి లారా గుజ్జా రమేష్ బీసీ రాష్ట్ర నాయకుడు ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఫణిందర్, విట్టల్, మల్లికార్జున్ గౌడ్,గజ్జల సత్యరాజ్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, రమణి, పోచయ్య అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తుల్లా రెడ్డి కోళ్ల ఈశ్వర్ ప్రసాద్ గౌడ్, రోజా, గోపగోని రామ్ గౌడ్, వేణుమాధవ్, నితీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లో ఘనంగా ప్రవేట్ ఎలక్ట్రీషన్ల యూనియన్ మీటింగ్ .. హాజరైన ప్రముఖులు



తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28

మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మరియు టెక్నీషియన్ యూనియన్ స్టేట్ కమిటీ మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మీటింగ్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ఏ .వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు టెక్నీషియన్ మరియు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 6లక్షల నుండి10 లక్షల వరకు పెంచినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందకు కృతజ్ఞతలు తెలిపారు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎలక్ట్రిషన్లు మరియు భవన నిర్మాణ కార్మికులు మరియు యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ జిల్లా ప్రెసిడెంట్ ,సెక్రటరీ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు దుస్తుల పంపిణీ బోధన్ మండల తాసిల్దార్ విట్టల్ చేతుల మీదుగా దుస్తుల పంపిణీ



తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 28.

బోధన్ మండల తాసిల్దార్ విట్టల్ గారి చేతుల మీదుగా అనాధ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు దసరా పండుగ సందర్భంగా రేషన్ డీలర్ల అసోసియేషన్ కార్యదర్శి సనాపాటిల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండక్కు 12.పిల్లలకు దుస్తుల పంపిణీ చేస్తామని ఆయన అన్నారు ఇలా ఎన్నో సంవత్సరాలు ఉండి చేస్తున్నామని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ సండే మార్కెట్‌లో బతుకమ్మ పండుగను సండే మార్కెట్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించనున్నారు. 1వ బహుమతి ?20,000/- 2వ బహుమతి ?15,000/- 3వ బహుమతి ?10,000/- అదనంగా ఐదుగురికి పట్టు చీరలు కానుకలు. ఈ ఏర్పాట్లను రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. కోనేరు శుభ్రపరిచి కొత్త నీరు విడుదల చేయాలని, లైటింగ్, స్టేజీ, సౌండ్ సిస్టమ్ తదితర పనులు పూర్తిచేయాలని సూచించారు.

## అంగరంగ వైభవంగా దుర్గాదేవి బోనాల జాతర

మామడ మండల్ రిపోర్టర్ సెప్టెంబర్ 28( తెలంగాణ పత్రిక)



నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొరిటీకల్ గ్రామంలో ఏర్పాటు చేసుకున్న దుర్గమ్మకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ప్రతిరోజు అమ్మవారికి రోజుకో రూపంలో అమ్మవారి నీ అలంకరిస్తూ ప్రత్యేక పూజలు చేస్తూ అదేవిధంగా ఆదివారం ఏడవ రోజున శ్రీ మహా చండి దేవీ రూపంలో అలంకరించారు అలంకరించిన అనంతరం గ్రామంలో ఉన్న మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు పెద్ద ఎత్తున సమర్పించడం జరిగింది దానితో పాటుగా ఆటపాటలతో డీజే చప్పులతో కోలాటాలతో అమ్మవారి బోనాలని ఊరేగించారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ సభ్యులు అదేవిధంగా విడిసి పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బి.వై.ఎస్.ఎస్ నియామక పత్రాలు అందజేత



సత్తుపల్లి, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, సరోజనాపురం గ్రామంలో, భారతీయ యువ సేవా సంఘ్ (బి వై ఎస్ ఎస్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అండ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో నియామక పత్రాలు అధికారికంగా అందజేయబడ్డాయి. నియామక పత్రాలు అందుకున్న వారిలో చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జిగా సవళ్ళ గోపిరాజు, తండ్రి: రామమూర్తి, రాఘవపురం గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా నియమితు లవ్వగా చింతలపూడి మండల ఇన్చార్జిగా బొంకురి ఆదినారాయణ, తండ్రి: పాపయ్య, రాఘవపురం గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా నియమితులైనట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ నియామకాలు భారతీయ యువ సేవా సంఘ్ (బి వై ఎస్ ఎస్) కార్యకలాపాలు, సేవా కార్యక్రమాలు మరియు సంస్థ బలోపేతం కోసం చేయబడ్డాయని ఆయన తెలిపారు. బి వై ఎస్ ఎస్ అనేది భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్, హౌసింగ్ అండ్ ఎం ఎస్ ఎం ఈ కి అనుబంధంగా పనిచేస్తూ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆదేశాలు, స్ఫూర్తి, సేవా సిద్ధాంతాలకు అంకితమై ఉంది అన్నారు. కొత్తగా నియమితులైన బాధ్యులు సమాజ సేవా దృక్పథంతో, నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు పిలుపునిచ్చారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ పడాల అజయ్



పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి, సాంబయ్యపల్లి, కోదురుపాక, నీరుకుల్ల గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా కొలువైన శ్రీ దుర్గామాత మండపాలను ఆదివారం రోజున గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ సందర్శించి,అమ్మ వారి దీవెనలు పొందారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పడాల అజయ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ,దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక శక్తిని, ఐక్యతను, స్ఫూర్తిని నింపుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి భక్తి కార్యక్రమాలు మన సాంప్రదాయాలు, సంస్కృతిని నిలబెట్టడంలో కీలకంగా ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళా భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భారతి ఆధ్వర్యంలో బతుకమ్మల పోటీ

ప్రజా భారతి
సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ
మోత్కూరు

మోత్కూర్, తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మోత్కూర్ ప్రజా భారతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పల్లెర్ల వెంకన్న కళ్యాణి దంపతుల సౌజన్యంతో సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని రేపు 29-9-2025 న మోత్కూరు ఉన్నత పాఠశాల మరియు మార్కెట్ కమిటీ ఆవరణలో పోటీలు ఏర్పాటు చేసినట్లు ప్రజాభారతి అధ్యక్షులు బోళ్ళ హనుమంతు ఆదివారం విలేకరులకు తెలిపారు. ప్రధమ బహుమతి రూ 5000 ద్వితీయ రూ 3000 నగదు తృతీయ బహుమతిగా రూ2000 నగదు తో పాటు ప్రోత్సాహక బహుమతులుగా 20 చీరలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాల్సిందిగా కోరారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు ఉన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘం భవనం ప్రారంభోత్సవం







-కనగర్తి లో రూ. 24.30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు.

-కాంగ్రెస్ సర్కార్ తోనే సంక్షేమం..

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం రోజున 24.30 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవనం పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల భవనాలు నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో తాను ఎమ్మెల్యే గా ఎన్నికైనప్పటి నుండి రూ. 1.03 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్లు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులుమాజీ ప్రజాప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అల్ల సుమన్ రెడ్డి, చికట్ల మండేయ్య, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్,, కార్యకర్తలు, అభిమానులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గుండంపల్లి, తిమ్మాపూర్ కి ఆర్టీసీ బస్సు

-నెరవేరిన బిట్ల శ్రీనివాస్ కల

-మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం పుష్పాభిషేకం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం గుండంపల్లి, మొండ్రాయి గూడెం, తిమ్మాపూర్ పరిసర ప్రాంతాల్లో ఇటీవల రహదారుల అభివృద్ధి పనులలో భాగంగా, నర్సంపేట నుండి కొత్తగూడ మీదుగా గుండంపల్లి, తిమ్మాపూర్ కి వెళ్లే నర్సంపేట ఆర్టీసీ డిపో బస్సు సౌకర్యం ను నిలిపివేసిన సంగతి విధితమే, ఇటీవల గ్రామస్తుల, ప్రయాణికుల కష్టాలను చవిచూసిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇన్చార్జ్ బిట్ల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కు వివరించగా, వెంటనే మంత్రి డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి కి ఆదేశాలు ఇవ్వగా.. వెంటనే సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్, రహదారులను పరిశీలించి తాత్కాలిక రోడ్డు అభివృద్ధి పనులను బిట్ల శ్రీనివాస్ వారి సొంత ఖర్చులతో పనులను చేయించి, డిపో మేనేజర్ కు తెలపడంతో నర్సంపేట ఆర్టీసీ బస్సు ను అశోక్ నగర్, వయా దబిడిపేట మీదుగా నేడు గుండం, తిమ్మాపూర్, మొండ్రాయి గూడెం కు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ప్రయాణికుల కష్టాలను అర్థం చేసుకొని బస్సు సౌకర్యాన్ని కల్పించిన, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ చిత్రపటానికి పాలాభిషేకం.. పుష్ప అభిషేకం! చేసిన గ్రామస్తులు. మంత్రి సీతక్కకు డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి లకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన, గుండంపల్లి గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో బిట్ల స్వరూప శ్రీనివాస్, గట్టి రమేష్, దానం నారాయణ, లక్కాకుల రాజు, తోట మాధవులు, వద్ది సోమయ్య, పసునూటి సాంబయ్య, బిట్ల హరీష, దానం పద్మ, బిట్ల నాగమ్మ గట్టి అనసూర్య, గట్టి లక్ష్మీకాంతం, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

గంగాధర సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ బతుకమ్మ పండుగను ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో తెలుగు ప్రవాసితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ప్రాంతీయ వలసవాదులు, ఇతర ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాల పట్ల ప్రేమను చాటారు. మహిళలు రంగురంగుల చీరెలతో, పూలతో అలంకరించిన బతుకమ్మలతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఆస్ట్రేలియాలో తెలంగాణ సంస్కృతి పరిమళించిన మధుర స్మృతిగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, "విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలను మరవకుండా ఈ స్థాయిలో జరుపుకోవడం గర్వకారణం. బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం తెలంగాణకు గౌరవంగా నిలుస్తోంది," అని పేర్కొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగలకు పెద్దపీట వేస్తోందని, బతుకమ్మ వంటి పండుగల నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నదన్నారు. తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ అనేది ప్రాచీన సంస్కృతికి కేంద్ర బిందువుగా నిలిచింది. అలాంటి ప్రాంతం నుంచి ఉద్భవించిన బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపు అభిమానం కలిగించే విషయం," అన్నారు. ఈ వేడుకలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. ఈ సంబరాల్లో అధ్యక్షుడు నరేందర్ కుమార్ చొల్లూరి, ఉపాధ్యక్షుడు మాధవ రెడ్డి గుర్రం, కార్యదర్శి దయాకర్ బచ్చు, సభ్యులు ఉమేశ్ వంగపల్లి, సంతోష్ రావు ఏకే, విజయ నల్ల, శ్రీకళా రూపిరెడ్డి, ప్రియాంక కర్క, విజయ్ కోరబోయిన, ప్రేమలత వాసాల, విరించి రెడ్డి ఎక్కంటి, హరిత తన్నీరు తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్నుల విందుగా కూచిపూడి నృత్యోత్సవం

-ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ

-శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీ విద్యార్థుల ప్రదర్శన

-నాట్యాచార్యులు అంజయ్య గౌడుకు ఘన సన్మానం

సంగారెడ్డి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి






సుమన్ ఆర్ట్ థియేటర్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నాంపల్లి బిర్లా ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన కూచిపూడి నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ శిక్షణలో రూపుదిద్దుకున్న శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీకి చెందిన పలువురు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఆద్యంతం కన్నుల పండుగగా సాగిన నృత్య ప్రదర్శనలు కూచిపూడి అభిమానుల కరతాళ ధ్వనులతో ఆడిటోరియం మారు మ్రోగింది. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, మరికొందరు ప్రముఖులు నాట్యాచార్యులు అంజయ్య గౌడును ఘనంగా సత్కరించి శిష్య బృందానికి ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

# అభివృద్ధికి ప్రతీకగా అమీన్పూర్ మున్సిపాలిటీ

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మూడు కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక






అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, టైలర్స్ కాలనీ, వందనపురి కాలనీ, మల్లికార్జున హిల్స్, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో మూడు కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, యూజీడి పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఐదు రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుల్జపూర్ భవాని మందిరానికి వెళ్తున్న ఇప్పేపల్లి గ్రామ భక్తులు

- జహీరాబాద్ నియోజకవర్గం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28,





మహారాష్ట్ర లోని తులజాపూర్ అనే స్థలం ఎంతో గొప్ప చరిత్ర కలిగిన పుణ్య స్థలంగా పేరుగాంచిన భవాని మాత సాక్షాత్తుగా ప్రతక్షమయి శత్రువులతో యుద్ధం చేసే శక్తిని ప్రసాదించినట్లు, భారతదేశం మొత్తం హిందువులు తుల్జా భవానీ ఆలయం (మరాఠీ: అనేది భవానీ దేవతకు అంకితం చేయబడిన హిందూ దేవాలయంగా భావిస్తారు. కావున ప్రతి సంవత్సరం దేవి యొక్క ఆశీర్వాదల కోసం ఇప్పేపల్లి గ్రామం నుండి తుల్జపూర్ వెళ్తాము అని గ్రామ ప్రజలు,యూవత అంటున్నారు. ఇది భారత దేశంలోని మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జాపూర్‌లో ఉంది. ఇది 51 శక్తి పీఠాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇది షోలాపూర్ నుండి 45 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఆలయాన్ని 11వ శతాబ్దంలో మరాఠా గోనే బుద్దా రుద్రదేవ నిర్మించిన ఆలయ నిర్వహణ, పూజారి హక్కులు మా రాథోర్ క్రమంగా మరాఠి అయినది . తుల్జా భవానీ దేవిని వివిధ ప్రాంతాలలో తులజా, తురజా, త్వరిత, ఏడుగురు అక్క చెల్లెలు అవతారం పేర్లు 1, తుల్జా 2, మారెమ 3,అంబా, 4 కమలాక 5,అమలాక 6, అశోదర,7, ద్వాళంగా ఈ ఎడుగురిని ఒకే ఒక అవతారం తో జగదాంబ అనే పేరు తో పిలుస్తారు.

# మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ అమ్మవారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )







ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ లోని బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో దుర్గమ్మ దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి, ఆదివారం ఏడవ రోజు సందర్భంగా అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారిపూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయణం కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు దేవిలాల్ శర్మ రాకేష్ శర్మ దీరజ్ హర్షం రోహన్ యువ మాణిక్ బద్రి సాయి తేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ విజయ దుర్గాదేవి దేవి శరన్నవరాత్రి మహోత్సవములో పాల్గొన్న భవాని దీక్ష పరులు, భక్తులు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ నందు పూజారి మాట్లాడుతూ అన్ని ఆరాధనలలో కెల్లా అమ్మవారి ఆరాధన గొప్పదని తెలిపారు. తల్లి ప్రధాన దైవము కనుక, లోకాలను ఏలే జగజ్జనని ,ఆది పరా శక్తి అయిన దేవీ ఆరాధన ఎంతో శక్తివంతమైందన్నారు. ఆశ్వయుజమాస శుక్లపక్షం పాడ్యమి మొదలు కొని దశమి వరకు ఎవరైతే అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో అవతారంగా కాళికగా, దుర్గగా, బాలా త్రిపుర సుందరిగా, అన్నపూర్ణాదేవిగా, మహాలక్ష్మి గా ఎవరైతే పూజలు చేస్తారో వారికి కోరుకున్న కోరికలు తీరుతాయని, సిరిసంపదలు భోగభాగ్యాలు కలుగుతాయని వివరించారు. ఈ నేపథ్యంలో కార్మిక ప్రాంతం 3 ఇంక్లైన్‌లో దేవి శరన్నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏడవ రోజు అమ్మవారికి విశేష పూజలు హెూమాలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో దీక్షాపరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

# శరవేగంగా పోచమ్మ కుంట చెరువు కట్ట అభివృద్ధి పనులు

- రోడ్డు పనులను పర్యవేక్షించిన హెచ్ఎండిఏ అధికారులు
- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ
- హెచ్ఎండిఏ,మున్సిపల్ ,ఇరిగేషన్ అధికారులకు తుంగతుర్తి రవి ప్రత్యేక ధన్యవాదాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 డివిజన్,5వ డివిజన్ లకు మధ్య అనుసంధానంగా ఉన్న పోచమ్మ కుంట కట్టపై హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మేడిపల్లి నుండి పర్వతాపూర్ వెళ్లే ప్రజలకు ముఖ్యంగా 17వ డివిజన్, 5వ డివిజన్ వాసులకు అత్యంత సౌకర్యవంతంగా ఉండేందుకు పోచమ్మ కుంట కట్టను అభివృద్ధి చేసి హెచ్ఎండిఎ నిధులతో నూతన సిసి రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని హర్షం వ్యక్తం చేస్తూ, రోడ్డు అభివృద్ధిలో ప్రత్యేకంగా సహకరించిన హెచ్ఎండిఏ అధికారులు అప్పారావు ఈఈ, వేణుగోపాల్ డి ఈ, రమేష్ ఏఈ, కాంట్రాక్టర్ సూపర్వైజర్ బాలకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులైన ఏఈ, ఈడీ, కమిషనర్ అలాగే ఇరిగేషన్ అధికారు లైన ఏఈ, ఈడీ, ఈ ఈ, తదితరులకు తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హెచ్ఎండిఏ ఈ ఈ అప్పా రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అభివృద్ధి పనులను పర్యవేక్షించిన హెచ్ఎండిఏ ఈ ఈ అప్పారావు మాట్లాడుతూ పోచమ్మ కుంట చెరువు కట్ట అభివృద్ధిలో భాగంగా వేస్తున్న సిసి రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని, అదేవిధంగా పీర్జాగూడ కార్పొరేషన్ పరిధిలోని పెండింగ్లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## బతుకమ్మ చీరలు ప్రతి ఒక్క నిరుపేదకు అందాలి

- సిపిఐ మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు కరిష రత్నకుమారి




కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం ఎన్ ఎఫ్ ఐ డబల్యూ (సిపిఐ) శేషగిరి భవన్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వానికి చిన్న విన్నపం చేస్తున్నాము డ్వాక్రా లో ఉన్న మహిళలకే బతుకమ్మ చీరలు ఇస్తాము అని అంటున్నారు కానీ డ్వాక్రాలో 60 సంవత్సరాలు దాటిన మహిళలు సభ్యులుగా ఉండరు, వారు బతుకమ్మ చీరలకు అర్హులు కారా, డ్వాక్రాలో ఇవ్వడం మానివేసి ఎప్పటిలా రేషన్ కార్డు వున్నవారికి చీరలు ఇవ్వండి అప్పుడు నిజమైన పేదవారికి అందుతాయని తెలియజేస్తున్నాము, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి మహిళా సమాఖ్య నుండి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో కరీష రత్నకుమారి షాహిన్, మంద నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర శాలివాహన ప్రజాపతి యువసేన ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న

- కుమ్మరి సంఘం మహిళా అధ్యక్షురాలు,అడ్వకేట్ మల్లెల ఉషారాణి





కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక )

కే ఎస్ పి యువసేన, యువసేన బాధ్యులు కొలిచలం పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో,యువసేన అధ్యక్షులు నవీన్ కుమార్,కిరణ్ కుమార్, గీత ప్రవీణ్ కుమార్, రవితేజ,, మరియు టీము కార్యక్రమ దిగ్విజయంగా నిర్వహించారు ,ఇందులో ఆర్ట్ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు,, ముఖ్య అతిథులుగా, సినీ,నాటక, కళాకారులు వెంకట అప్పారావు, మల్లెల రామనాథం, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మహిళా అధ్యక్షురాలు అడ్వకేట్ మల్లెల ఉషారాణి , జిల్లా అధ్యక్షులు, బాడిశ శంకర్రావు గంగాధర శ్రీనివాస రావు , సిరికొండ వెంకట్రావు, బాల కృష్ణ,కనుగుల,సుదర్శన్, తిగుళ్ల శ్రీను, కొయ్యడ బ్రహ్మం, రేణిగుంట్ల రవి,రంగా, రామారావు,, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు





వాంకిడి, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

2025 స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. వాంకిడి మండలంలో జడ్పిటిసి ఎస్టీ మహిళ, ఎంపీపీ ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ అయ్యాయి. జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా శనివారం ఎంపిక జరిగింది. గతంలో బీసీలకు ఈ స్థానాలు కేటాయించగా, ఇప్పుడు ఎస్టీలకు దక్కాయి. దీంతో బీసీ నాయకుల్లో అసంతృప్తి వ్యక్తమవు తోంది.ఒక్క రోజులోనే సమీకరణలు మారిపోవడంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు రిజర్వేషన్లను అయోమ యంలో పడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు ఎస్టీ అభ్యర్థుల కోసం వేటను ప్రారంభించారు. మండలంలో పేరు ప్రఖ్యాతలు ఉన్నా కొంత మంది అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేయడానికి సిద్ధం అవుతున్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీఓ



గంగాధర సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక) :

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గంగాధర మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం మండల పంచాయతీ అధికారి గౌరి రమేష్ పరిశీలించారు. నారాయణపూర్, నాగిరెడ్డిపూర్, ఒద్యారం , గంగాధర గ్రామాలను సందర్శించి బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, తగిన విధంగా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి పారుదల, కాంతి ఏర్పాట్లు వంటి అంశాల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టుకు పోటెత్తుతున్న వరద



సంగారెడ్డి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూర్ ప్రాజెక్టుకు ఆదివారం కర్ణాటక మరియు మహారాష్ట్రల నుండి భారీగా వరద ప్రభావం కొనసాగుతుంది. ఊహించని స్థాయిలో వరద పూట రావడంతో పదేళ్ల తర్వాత ప్రాజెక్టు చెందిన 10 గేట్లను అధికారులు తెరిచారు ఈ పరిణామం స్థానికంగా అందువలన ఐక్యత ఇస్తుంది. ఒకరికు కట్టకపోతే అయిపోద్ది అని ఆలోచనలో ఉన్నటు వంటి రాష్ట్ర ప్రభుత్వం, ఏమి కాదు ఈసారి కి పర్వాలేదు అని చూసిన బృందం. వీరిద్దరి మధ్య కొట్టుమిట్టాడుతున్న సింగూరు ప్రాజెక్టు ముంపు గ్రామాలు. ప్రస్తుతం 89. 615 క్యూసెక్కుల ఇన్ఫ్లో నమోదయింది. ప్రాజెక్టులోని 17 గేట్లలో 10 గేట్లను తెరిచి, 87.221 క్యూశుక్ల నీటిని ఇవ్వకు విడుదల చేసినట్లు ఇరిగేషన్ ఏఈ స్టాలిన్ తెలిపారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తుండడంతో నీటిమట్టం 18 పాయింట్ 2 ఒకటి రెండు టీఎంసీలకు చేరుకుంది. సత్వరమే అధికారులు పట్టించుకోని ప్రాజెక్టును కాపాడే విధంగా చూసుకోవాలని ముంపు ప్రాంతాల గ్రామ ప్రజలందరూ కోరుచున్నారు.

## అలంకరణ శ్రీ మహాలక్ష్మి దేవిగా ముమ్మా దేవి





రాయికోడ్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28

సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ అలంకరణ శ్రీ మహాలక్ష్మి దేవిగా ముమ్మా దేవి భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి

**– 134 కోట్లతో అభివృద్ధి పనులు...**

**– ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి).







వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో 134 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ముందుకెళ్తాం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ,జూపల్లి కృష్ణా రావు, వాకాటి శ్రీహరి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డా. వంశీకృష్ణ, డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కొండారెడ్డిపల్లి అభివృద్ధి కమిటీ చైర్మన్, కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కలిసి పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణా రావు, వాకాటి శ్రీహరి, మాట్లాడుతూ తెలంగాణ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకాటి శ్రీహరి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉన్న మా ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య సేవలు, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లి గ్రామం దేశంలోనే ఓ ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంది. ఇటీవల గ్రామంలోని 516 గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు అన్నింటికీ సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామం విద్యుత్ స్వావలంబన సాధించిందని, కొండారెడ్డిపల్లి గ్రామ సౌర విద్యుత్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.10.53 కోట్లు. అందులో రూ.7.96 కోట్లతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేశారు. రూ.2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించారు. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో స్వాతంత్ర్యం కల్పించడమే కాదు, అదే సమయంలో ఆర్థిక ఆదాయాన్ని కూడా గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించారు. పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రభుత్వ భవనాలకు కూడా సోలార్ ఏర్పాటు, విద్యుత్ బిల్లుల లేకుండానే జీవిత జీవన విధానం, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ఆదాయం రెండింటికీ దోహదం ఈ కార్యక్రమం పునరుత్పత్తి శక్తికి ప్రాధాన్యతనిచ్చే దిశగా రాష్ట్రస్థాయిలోని ప్రథమంగా కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మార్గనిర్దేశం చేస్తుందని మంత్రులు తెలిపారు. ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ప్రతి KW కు సగటుగా 120 యూనిట్లు వస్తాయి. ఇంటి వినియోగం తర్వాత మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. యూనిట్‌కు రూ.5.25 చెల్లించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ లబ్ధిదారులతో ఒప్పందం కుదుర్చుకుంది. సెప్టెంబర్ నెలలో మొత్తం గ్రామం నుండి సుమారు ఒక లక్ష యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపారు. దీంతో ఒక్క నెలలోనే గ్రామస్తులు కి సుమారు రూ.5 లక్షల ఆదాయం సమకూరిందని మంత్రులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ఏర్పాట్ల తో పాటు, విద్యార్థులకు నైపుణ్యమైన వైద్య విద్యను అందించడంతోపాటు ప్రతి జిల్లాలో డయాబెటిస్ నుండి క్యాన్సర్ వరకు చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా డయాలసిస్ కేంద్రాలు ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన గంట (గోల్డెన్ అవర్)లోపు వైద్యం అందించే విధంగా తెలంగాణవ్యాప్తంగా ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రులు పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, క్యాన్సర్ నివారణకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు. తెలంగాణలో నైపుణ్యమైన యువతను తీర్చిదిద్దాలని ఉద్దేశంతో 65 ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సమూలంగా మార్చి ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యం కలిగిన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో గత ఏడాది ఇదే ప్రాంగణంలో ఏటీసీలకు పునాదులు వేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 65 ఏటీసీలకు అదనంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో మరో 51 ఏటీసీలను ప్రారంభిస్తాం. ఈ 116 ఏటీసీలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాయి. రాష్ట్రంలోని ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఒక్కో ఏటీసీ కేంద్రానికి 45 కోట్ల రూపాయలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. నైపుణ్యం పెంచుకోవడానికి ప్రభుత్వం అన్ని అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవాలని మంత్రులు యువతకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి జిల్లాలో పాల శీతలీకరణ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా రైతులు పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులు సూచించారు.పాల ఉత్పత్తుల ద్వారా అనేక లాభాలతో పాటు అధిక మొత్తంలో లాభాలు పొందవచ్చని తెలిపారు. లాభదాయకమైన ఆదాయ వనరులుగా పాడి పరిశ్రమ రూపాంతరం చెందిందని, గ్రామీణ ప్రాంతంలోని రైతులు పాడి పశువులను పెంపొందించుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం 2025 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో 2.50 కోట్ల రూ?లు ఖర్చు చేసి బియంసియు కొండారెడ్డిపల్లి సామర్థ్యాన్ని రోజుకు 13,000 లీటర్ల నుండి 30,000 లీటర్లకు పెంచారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో రోజుకు 30,000 లీటర్ల పాల సేకరణ చేసే మోడల్ బియంసియు లలో మొట్టమొదటి బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ మన బియంసియు కొండారెడ్డిపల్లి మాత్రమే. అదేవిధంగా ఆదునిక ప్రమాణాలతో ప్రయోగశాల పరికరాలు మరియు ఇతర పనులకు మరో 1.05 కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రులు తెలిపారు.మొత్తం 134 కోట్ల రూపాయల వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టబడ్డాయి. వీటిలో భాగంగా 6 కోట్ల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు కొత్త సముదాయ భవనాల నిర్మాణాలు, 30 లక్షల రూపాయలతో పాల సేకరణ కేంద్రం, 30 లక్షల రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 30 వేల లీటర్ల సామర్థ్యంతో ఆధునిక పరికరాలతో పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభించబడ్డాయి. 20 లక్షల రూపాయలతో 10 సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు, 1 కోటి 30 లక్షల రూపాయలతో సోలార్ వీధి దీపాల ఏర్పాట్లకు శంకుస్థాపనలు చేశారు. 10 లక్షల రూపాయలతో పశువైద్యశాల కంపౌండ్ వాల్ మరియు భవన బ్యాలెన్స్ పనులు, 85 లక్షల రూపాయలతో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ నిర్మాణం, 7 కోట్ల రూపాయలతో 6 కిలోమీటర్ల రహదారి డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు, 20 లక్షల రూపాయలతో 7 కిలోమీటర్ల పరిధిలో 30 వేల మొక్కల అవెన్యూ ప్లాంటేషన్ పనులు ప్రారంభించబడ్డాయి. అలాగే 25 లక్షల రూపాయలతో అంగన్‌వాడీ కేంద్రం, 5 కోట్లు 50 లక్షల రూపాయలతో కొండారెడ్డిపల్లి–రాంనగర్ బిటి రహదారి, 50 లక్షల రూపాయలతో డ్వాక్రా భవనం, 35 లక్షల రూపాయలతో గ్రంథాలయం భవనం ఫస్ట్ ఫ్లోర్‌లో కల్చరల్ సెంటర్ పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోనే తొలిసారిగా 10 కోట్లు 31 లక్షల రూపాయలతో వ్యవసాయ పంపు సెట్ల సోలరైజేషన్ కోసం మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. 50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ సెంటర్ నిర్మాణం, 55 కోట్ల రూపాయలతో కొండారెడ్డిపల్లి గేట్ నుండి పోల్కంపల్లి గ్రామం వరకు రహదారి మెరుగుదల పనులు (భూసేకరణతో సహా), కొండారెడ్డిపల్లి ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పోల్కంపల్లి వరకు మిషన్ భగీరథ గ్రిడ్ పైప్‌లైన్ పనులు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, గ్రామస్థాయి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారి కరుణ కటాక్షాలే మనకందరికీ శ్రీరామరక్ష- అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక )





అమ్మవారి కరుణాకటాక్షాలే మనకందరికీ శ్రీరామరక్ష అని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా పాత పాల్వంచలోని, మైసమ్మ తల్లి దేవాలయంలో, ఆదివారం అన్నదానం, కార్యక్రమం నిర్వహించారు అన్నదానం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల,మాట్లాడుతూ అమ్మను నమ్మిన వారందరూ క్షేమంగా ఉంటారన్నారు.సుమారు 1వెయ్యి మందికి అన్నసంతర్పణ,: మైసమ్మ తల్లి దేవాలయంలో పూజల అనంతరం సుమారు ,1వెయ్యి మంది,భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో దేవాలయం పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ ,కమిటీ సభ్యులు మసనం శరత్,వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్,కరుకుల సతీష్,తన్నీరు మణికంఠ,ముత్యాల కోటేశ్వరరావు, వలగందుల సాంబయ్య,వంగా మోహిత్, బర్ల పాపారావు, పాశం నాసరయ్య, గుగులోతు మంగ్య, బొందిల శేషగిరిరావు, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, పైడిపల్లి మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో కుమ్మర శాలివాహన ప్రజాపతి యువసేన ఆత్మీయ సమ్మేళనం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 28( తెలంగాణ పత్రిక)

పాల్వంచ వజ్ర బ్యాంకెట్ హాల్‌లో కుమ్మర శాలి వాహన ప్రజాపతి యువసేన ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని యువసేన బాధ్యులు కొలిచలం పూర్ణ చందర్ రావు పర్యవేక్షణలో యువసేన అధ్యక్షులు నవీన్ కుమార్, కిరణ్ కుమార్, గీత ప్రవీణ్ కుమార్, రవితేజ మరియు బృందం సమన్వయంతో నిర్వహించారు. సమ్మేళనం సందర్భంగా ఆర్ట్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు



అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ, నాటక కళాకారులు వెంకట అప్పారావు, మల్లెల రామనాథం, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మహిళా అధ్యక్షురాలు అడ్వకేట్ మల్లెల ఉషారాణి, జిల్లా అధ్యక్షులు బాడిశ శంకర్రావు, గంగాధర శ్రీనివాస్, సిరికొండ వెంకట్రావు, బాలకృష్ణ, కనుగుల సుదర్శన్, తిగుళ్ల శ్రీను, కొయ్యడ బ్రహ్మం, రేణిగుంట్ల రవి, రంగా, రామారావు తదితరులు హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొన్న ప్రతినిధులు యువతలో సృజనాత్మకత,ఐక్యతను పెంపొందించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకు ఎంపికైన గిరిబాబు

నంగునూరు, సెప్టెంబరు 28(తెలంగాణ పత్రిక):

జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ అందించే రాష్ట్ర స్థాయి జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకు సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన దేవులపల్లి గిరిబాబు ఎంపికయ్యారు. సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురవన్నపేట ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని (ఎస్జీటీ)గా పనిచేస్తున్న దేవులపల్లి గిరిబాబు సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివిన అనంతరం సురవరం ప్రతాపరెడ్డి (పూర్వ పొట్టి శ్రీరాములు) తెలుగు విద్యాలయం నుంచి థియేటర్ ఆర్ట్స్‌లో పీజీ చేశారు. రంగ స్థలం, టీ వీ కళాకారు



డిగా ప్రసిద్ధి చెందారు. పలు లఘు చిత్రాల్లో నటించారు. టీటీసీ చదివి ఎస్జీటీ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. కళాకారుడిగా ప్రసిద్ధి చెందిన గిరిబాబు విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలను కళల ను మేళవించి ఆకర్షణీయంగా బోధిస్తున్నారు. ఉత్తమ బోధనతో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. గిరిబాబు బోధన చేస్తున్న పాఠ్యాం శాల వీడియోలు యూట్యూబ్ లో విశేష ఆదరణ పొందాయి. ఈ వీడియోలను పరిశీలించిన హైదరా బాద్‌లోని జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ గిరిబాబును జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు - 2025కు ఎంపిక చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.వీరికి ఈ నెల 29 వ తేదీన సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్‌లో ఈ పురస్కారాన్ని అందివ్వనున్నారు.

# దుర్గామాత దయతో ప్రజలకు ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలి డాక్టర్ సత్యంశ్రీరంగం

కూకట్‌పల్లి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

మహిమాన్వితమైన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కష్టాలు తొలిగిపోయి సకల శుభాలు, సిరిసంపదలు సమకూరతాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం అన్నారు. దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని ఆదివారం ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనను శాలువాల తో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందిం చారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన



అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ, దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందిం చారు. యువత, కాలనీవాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక, భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లను పునః సమీక్షించాలి

– మండల దళిత సంఘాల నాయకులు

వాంకిడి, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో ఇటీవల ప్రకటించిన జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్లు సక్రమంగా జరగలేదని జిల్లా అధికారులపై దళిత సంఘాలు ఆరోపించాయి. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అంబేడ్కర్ సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, సిద్ధార్థ యువజన సంఘం నేతలు మాట్లాడారు. మండలం ఏర్పాటైన 40 ఏళ్లుగా ఎస్సీ వర్గానికి ఒక్కసారి కూడా ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు రాలేదని పేర్కొన్నారు. గతంలో ఎస్టీ, బీసీ, జనరల్ వర్గాలకు మాత్రమే అవకాశాలు



కల్పించారని, ఎస్సీలకు మాత్రం నిర్లక్ష్యం జరిగిందని వారు వాపోయారు. ఈసారి అయినా రొటేషన్ ప్రకారం ఎస్సీకి అవకాశం వస్తుందని ఆశించారని కానీ మళ్లీ అన్యాయం జరిగిందన్నారు. కిందిస్థాయి అధికారులు స్వచ్ఛందంగా నివేదికలు పంపడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రిజర్వేషన్లను వెంటనే పునఃసమీక్షించాలని, లేకపోతే కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యాంరావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, సిద్దార్థ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్స వాల భాగంగా మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏడాది దుర్గాభవాని అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తూ సమాజానికి సేవ చేయడం అసోసియేషన్ సంప్రదాయంగా కొనసాగిస్తోంది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం తీసుకుని, ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులతో నిండిన ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు



నిర్వహించి అమ్మవారికి మహామంగళహారతి సమర్పి ంచారు. తరువాత అన్నదానం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ హాజరై అన్నదానంలో



పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ మహోత్సవంలో కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి, జనరల్ సెక్రటరీ విట్టల్, బాల్రెడ్డి, నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటస్వామి, భద్రయ్య, రాజాతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుర్గాదేవి వద్ద సామూహిక హెూమం

ముధోల్,28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం దుర్గాదేవి మండపాల వద్ద ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో హెూమ కార్యక్రమాలను చేపట్టారు. మండల కేంద్రంలోని ఓం శ్రీ మహా శక్తి దుర్గామాత వద్ద వేదపండితుల ఆధ్వర్యంలో వేద మంత్రచరణ మధ్య హెూమ కార్యక్రమాలను నిర్వహించారు. హెూమ కార్యక్రమంలో దంపతులు కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలు ఆయురా రోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మ వారిని వేడు కున్నారు.



# నరేంద్ర మోదీ నాయకత్వం దేశం పటిష్టం

– బండి సంజయ్, కేంద్ర హెూం శాఖా సహాయ మంత్రి



నంగునూరు, సెప్టెంబరు 28(తెలంగాణ పత్రిక):

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత దేశం ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశంగా నిలిచిందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండ లానికి చెందిన కోల శ్రీకాంత్ గౌడ్ 30 మంది అనుచరులతో శనివారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో కలిసి బీ జే పీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మారిం దన్నారు. దీంతో దేశంలోని యువత బీ జే పీ వైపు చూస్తోందని అన్నారు. బీ జే పీ అభివృద్ధికి కృషి చేస్తూ రాష్ట్రంలో బీ జే పీని అధికారంలోకి తీసుకు రావటం కోసం అహర్నిశలు శ్రమిస్తామని చెప్పారు. ఇందు కోసం ఉద్యమ పురిటిగడ్డ సిద్ధిపేట కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సిద్ధిపేట నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలని చెప్పారు. సిద్ధిపేట నుండే మార్పు మొదలు కావాలని, కార్యకర్తలు పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని సూచించారు.

# మహాచండి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం

– జయ దుర్గాదేవి సన్నిధిలో మహా అన్నప్రసాద వితరణ



కొడిమ్యాల, సెప్టెంబర్ 28. తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల గ్రామంలో నెలకొల్పిన జయ దుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలొ భాగంగా ఆదివారం మహా చండి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బింగి మనోజ్ కుమార్. శ్యామల. కుమారుడు. ఉల్లాస్. కుమార్తె. నక్షత్ర. కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణకు



విరాళంగా సహకరించారు. అన్నప్రసాద వితరణలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జయ దుర్గామాత సన్నిధి నిర్వాహకులు, గ్రామ ప్రముఖులు, యువకులు, దీక్షాపరులు, భక్తులు గ్రామస్థులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జయ దుర్గా సేవా సమితి సభ్యులు నిర్వహించారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు





దేవరుప్పుల, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని శ్రీ వాసవి, సాయి, సంతోషిమాత దేవాలయంలో ఆదివారం దేవీ నవరాత్రులను ఘనంగా జరుపుకున్నారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివారం చండీ పరమేశ్వరి పీఠంలో సువాసిని పూజ, కుమారి పూజ, బాల పూజ



అత్యంత వైభవంగా జరిగింది. ఏడవ రోజు కాత్యాయని దేవిగా చండీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా మహా చండీ అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు తిలకించారు. పూజా కార్యక్రమం లో పాల్గొని పునీతులయ్యారు. ఆలయ అర్చకులు, సిద్ధాంతి. అవసరాల ప్రసాద శర్మ అమ్మవార్లను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



సంగారెడ్డి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి ఈ సంబరాలను ప్రారంభించారు.మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలతో ఉత్సవంగా పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ అంటేనే ఆడవారికి ఎంతో మురిపం అనిపిస్తుంది కావున కొంతమంది ఉద్యోగస్తులకు కష్టమనిపించిన బతుకమ్మ అంటేనే మహిళలకు పుట్టిన పేరుగా చెప్పుకోవచ్చు.ఇట్లాంటప్పుడు మున్సిపల్ ఆఫీస్ గానీ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో గానీ ఆడవారు బతుకమ్మలకు పూజలు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ పాడుతూ జరుపుకోవడం సంబరం అనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో మేనేజర్ సూర్య ప్రకాష్‌తో పాటు పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

శ్రీదేవి శరన్నవరాత్రిలి మహోత్సవాల సందర్భంగా,పాల్వంచ మండల పరిషత్ ( ఎండిఓ ) కార్యాలయంలో శనివారం రాత్రి ఉద్యోగుల తో కలిసి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అత్యంత ప్రీతికరంగా పూలను పేర్చి వాటి చుట్టూ నృత్యాలు చేస్తూ జరుపుకునే పండుగ,బతుకమ్మ పండుగ, అన్నారు. అమ్మలుగన్న అమ్మ పెద్దమ్మ ను భక్తితో కొలిస్తే అంతా శుభం జరుగుతుంది అని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమం లో ఎండిఓ విజయభాస్కర్ రెడ్డి,ఎపిఓ రంగా, ఇంటిలిజెన్స్ సీఐ హరి సింగ్, పంచాయతీ కార్యదర్శులు, మహిళా ఉద్యోగులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నూకల రంగారావు, నాయకులు వై వెంకటేశ్వర రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, బండి నాగరాజు, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన గౌతమ్ రాజ్‌ను సన్మానించిన పూర్వ ఉపాధ్యాయులు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 28:

పెబ్బేరు పట్టణానికి చెందిన షాను వర్ధన్ కుమారుడు గౌతమ్ రాజ్‌ను ఆదివారం పూర్వ ఉపాధ్యాయులు సన్మానించారు.సంధర్భంగా వారు మట్లాడుతూ గౌతమ్ రాజ్ ఎంబీబీఎస్ లో సీటు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మెడికల్ కళాశాల లో సీటు సాధించిన గౌతమ్ రాజ్ ఎంబీబీఎస్ పూర్తి చేసి సమాజసేవ లో పాల్గొని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బాలరాజు, రవీందర్, ఎల్లస్వామి,శంకర్, శుర్యకర్ణ, ప్రభాకర్, రాజేష్, కుమార్, మల్లేష్, మురళి గౌడ్, ఫయద్దీన్, షాణువర్ధన్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## పరాశక్తి దుర్గామాత వద్ద సామూహిక కుంకుమార్చన

ముధోల్:28 సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్‌లోని దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పరా శక్తి దుర్గామాత వద్ద మహిళలు సామూహిక కుంకు మార్చన పూజలను ఆదివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణాల మధ్య గణపతి, గౌరీ, కలశ, కుంకుమార్చన పూజలను నిర్వహింపజేశారు. కుంకుమార్చన పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో చేశారు. దీంతో అమ్మవారి దయతో గ్రామస్తులందరూ అష్టశ్వర్యాలు ఆయురా రోగ్యాలతో ఉంటూ పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతను వేడుకు న్నారు. అనంతరం దుర్గ దేవి హారతి కార్యక్రమంలో భక్తులు పాల్గొని మొక్కుల ను చెల్లించుకున్నారు.పరాశక్తి దుర్గామాత వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

– మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న సాయిబాబా టెంపుల్ రోడ్ వద్ద సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం కోసం 24 కోట్ల నిధులతో 8.4 కిలోమీటర్ల సమ్మేళనం గోడ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జి నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవ లభిస్తుందని, గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇది బలమైన వేదిక అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ గిరిజన సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులను సమకూర్చుతామని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.యూనివర్సిటీ ఏర్పాటు వల్ల విద్యా రంగం, జిల్లా అభివృద్ధికి సహకారం ఏర్పడుతుందని విద్యార్థులు, యువత, స్థానికులు అందరూ ఈ యూనివర్సిటీ ద్వారా అద్భుత ఫలితాలను రాణిస్తారన్నారు.ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమం, విద్యా అవకాశాలను ఎల్లప్పుడూ ప్రాధాన్యత




ఇస్తుందని, యూనివర్సిటీ ఏర్పాటు ములుగు జిల్లాకు గౌరవాన్ని కలిగించడమే కాక, విద్యా రంగంలో కొత్త మైలురాయిని సృష్టిస్తుందన్నారు. ఈ సందర్భం గా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు కాబోతున్న సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీలో 80 శాతం స్థానిక విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించడం జరుగుతుందని యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడానికి ముఖ్యమైన వేదికగా మారుతుందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని గిరిజన యూనివర్సిటీ అన్ని అవకాశాలు అందుబాటులో వస్తాయని అన్నారు. అన్ని హంగులతో ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటుచేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా, యువత సుస్థిరమైన భవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని సమాజానికి, జిల్లా అభివృద్ధికి, మరియు గిరిజన సంక్షేమానికి అభివృద్ధిలో మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నాగేష్ మాట్లాడుతూ 24 కోట్ల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోని గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసేలా, ఆర్థిక అభివృద్ధిలో కూడా యూనివర్సిటీ ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. త్వరలోనే క్యాంపస్ నిర్మాణం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో యూనివర్సిటీ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి





సెంట్రల్ గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసినందుకు దేశ ప్రధాని, స్థానిక కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. యూనివర్సిటీ వేగవంతంగా ఏర్పాటు చేసే విషయంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ తో కలిసి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ లో రాబోయే ఐదు సంవత్సరాలలో 3000 నుంచి 5000 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించనున్నారని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా కూడా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంచే విధంగా చూస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ గిరిజన యూనివర్సిటీలో ప్రస్తుతానికి 42 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, కేంద్ర ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ఇతర రాష్ట్రాల గిరిజన విద్యార్థులు కూడా ఇక్కడ యూనివర్సిటీలో ప్రవేశాలు పొందడం జరిగిందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ కి కేర్ టేకర్ గా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు అదనపు బాధ్యతలు అందించడం జరిగిందని తద్వారా యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారామ్ నాయక్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిహెచ్‌ఎల్ లో ఓనం ఉత్సవాలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

బిహెచ్‌ఎల్ అయ్యప్ప దేవాలయం ఆవరణలో, కేరళ సంబంధిత నాయర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఓనం మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, MDR ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. నాయర్ అసోసియేషన్ ప్రతినిధులు పృథ్వీరాజ్‌ను శాలువా మరియు మోమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు




తూ ఓనం పండుగ కేవలం కేరళ ప్రజలకు మాత్రమే కాకుండా, మన దేశంలోని సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక అని, పండుగలు ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత, సహకార భావాలను పెంచుతాయని, మనం ఎక్కడి నుంచో వచ్చినా, ఏ భాష మాట్లాడినా, పండుగలే మనందరినీ కలుపుతాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, ఓనసద్య (విందు భోజనం) తో వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులు మిర్యాల రాఘవ రావు, నాయర్ అసోసియేషన్ సభ్యులు, కేరళ రాష్ట్ర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వల్లే రూ.15 వేల కోట్ల నష్టం

– బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంభావం వల్లే తెలంగాణకు రూ.15 వేల కోట్ల నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి చేతకాని తనం, అహంభావం కారణంగా రాష్ట్రాభివృద్ధి గాడి తప్పిందని ఆయన వ్యాఖ్యానించారు. మెట్రో రైల్ ను 'ఎల్ అండ్ టి' సంస్థ కోసం తీసుకుంటామన్న రేవంత్ ప్రభుత్వ నిర్ణయం వలన రూ.15,000 కోట్ల భారం ప్రజలపై పడిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ అవసరాల కోసం, ఉనికిలో లేని ఫోర్త్ సిటీ వైపు మళ్లించే నెపంతో, ఏకపక్షంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్‌ను రద్దు చేశారని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ వద్ద అక్రమ కేసులు పెడతామని ఎల్ అండ్ టీ వంటి భారీ కార్పొరేట్ సంస్థను బెదిరించారని కేటీఆర్ ఆరోపించారు. ఇది కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, కమీషన్ల కోసమేనని కేటీఆర్ అన్నారు. నేషనల్ టెలివిజన్ లోనే స్వయంగా ఎల్ అండ్ టీ కంపెనీ సీఎఫ్‌ఓను జైల్లో పెట్టాల్సిందిగా పోలీసులను కోరానని గొప్పలు చెప్పుకున్నారు. ఎల్ అండ్ టీ ప్రతిష్టను దిగజార్చి, సంస్థను నాశనం చేయడానికి ప్రయత్నించారు. అయితే, అదృష్టవశాత్తూ ఎల్ అండ్ టీ తెలంగాణ ప్రజల్లాగా చేతకాని ముఖ్యమంత్రిని భరించాల్సిన అవసరం లేకపోయింది. అందుకే వారు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోతున్నారు. సీఎం మితిమీరిన అహంభావం, గూండాగిరి కారణంగా రాష్ట్ర పన్ను చెల్లింపుదారులపై రూ.15,000 కోట్ల అప్పు భారం పడనుందని, ప్రభుత్వ చేతకానితనం వల్లే రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోయిందని, ఆరోగ్యశ్రీ పథకం



స్తంభించిందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అటకెక్కినాయని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీ రుణాన్ని భరించేందుకు మాత్రం రేవంత్ రెడ్డికి నిధులు ఉన్నాయని కేటీఆర్ రేవంత్ సర్కారుపై తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ఎక్స్' ఖాతాలో కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# భగత్ సింగ్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**- భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్**

వాంకిడి, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల జేత్వాన్ బుద్ధ విహార్‌లో భగత్ సింగ్ 118వజయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను ఆదర్శంగా తీసుకొని సమస్యలపై రాజులేని పోరాటం చేయాలని యువతను ఉద్దేశించి పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ లో చేరి అసెంబ్లీపై బాంబు



దాడి చేసిన ఆయన 23ఏళ్లకే ఉరిశిక్షను స్వీకరించారని తెలిపారు. భగత్ సింగ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జైరాం ఉప్రే, నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, రాం టెంకి ప్రతాప్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం ఆశించిన సమ సమాజం ఏర్పడలేదని, పాలకులు ప్రజల్ని దోచుకుంటున్నారని విమర్శించారు. విద్య, వైద్యం, ఉపాధి అందుబాటులోకి రాలేదన్నారు. మతోన్మాదం, మత్తుపదార్థాలపై యువత ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా సమస్యల పై ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు దీపక్, మహేష్, దుర్గం అమల్ , మనోజ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి దేవిగా వాసవి మాత

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 28:

పెబ్బేరుపట్టణ కేంద్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఏడో రోజు ఆదివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రహానికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు. మహిళలు, చిన్నారులు చిన్నమ్మవారి వద్ద కుంకుమార్చన, తదితర పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు



అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు.

# యుఫ్ టీవీ సీఈఓ ఆధ్వర్యంలో వీణవంకలో మహా అన్నదాన కార్యక్రమం

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని అతి పురాతన, ప్రాచీన,వైష్ణవ దేవాలయంలో ప్రసిద్ధిగాంచిన,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు ప్రతిష్ఠించిన,శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమన్ని, అన్నదాన ధాత యుఫ్ టీవీ సీఈఓదంపతులైన పాడి శిరీష -పాడి ఉదయ నందన్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక గ్రామ ప్రజలు, భవాని మాల ధారణ స్వాములు, అమ్మవారి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండల కేంద్రంలోని దుర్గామాత కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు దుర్గామాత ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి. విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో అమ్మ వారిని



ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. దక్షిణాయానంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల ప్రసిడెంట్ ఐరెడ్డి వెంకటరెడ్డి మండల కన్వీనర్ డా.సతీష్ మండల ప్రధాన కార్యదర్శి మొగిలి విలేజ్ ప్రెసిడెంట్ రమేష్ మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు కుమార్, నరేష్ మాజీ రైతు సమితి కన్వీనర్ మహేందర్ మాజీ ఆలయ ధర్మకర్త వెంకటస్వామి, కుమార్ నాయకులు, కార్యకర్తలు శ్యామ్, శ్రవణ్, మల్లయ్య గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో భగత్ సింగ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలో ఆదివారం ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్, కార్యదర్శి సజ్జత్ ఖాన్, సహాయ కార్యదర్శులు పాండురంగం మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ లాంటి బలం గల వ్యక్తి ఈ యొక్క ప్రపంచానికి అవసరమని వారు కొనియాడారు. ధైర్యశాలి ఉన్నతమైన వ్యక్తి మనిషి కాబట్టి ఆయనకు ఇంతటి పేరు వచ్చిందని వారు తెలిపారు. ఇకనుంచి ప్రతి పౌరుడు భగత్ సింగ్ లాగా పోరాటానికి ముందుండాలని వారు తెలియజేశారు. చదువులో గాని ఆటల్లో గాని పాటల్లో గాని భగత్ సింగ్ చేసినటువంటి సాహసాలను మర్చిపోరాదని వారు కొనియాడారు. ఇలాంటి పట్టుదల ఉన్న వ్యక్తులు సమాజానికి అవసరం కాబట్టి అందరూ ఇలాంటి పట్టుదలను ఎంచుకొని భగత్ సింగ్ జ్ఞాపకార్థంగా ముందుకు వెళ్లాలని సాహసోపేతంగా అందరూ మనలో ఒకరిగా ఉంటూ సామాన్యులకు సేవ చేయడంలో కూడా ముందుండాలని వారు తెలిపారు.

# తలకొండపల్లి మండల కేంద్రంలో కబడ్డీ వాలీబాల్ పోటీలు

**- తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో దసరా స్పోర్ట్స్ స్పెషల్ క్యాంప్ ను నిర్వహిస్తున్న రంగారెడ్డి జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తలకొండపల్లి గ్రామానికి చెందిన వాలీబాల్ కోచ్ పీఈటి దుర్గపురం పాండు మరియు కబడ్డీ కోచ్ పెరుమాండ్ల శ్రీశైలం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు తమ వంతుగా ఆటల లో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా వారికి మెలకువలు నేర్పించి ఉత్తమ ఆటగాలుగా తీర్చిదిద్దాల నే ఒక దృఢ సంకల్పంతో తమ వంతుగా కృషి చేస్తున్నారు కావున ఆటలపై మక్కువ ఉన్న గ్రామాలలో ఉండే విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్నివినియోగించుకోవాలని





తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ తెలియజేస్తూ ఆటలలో మీ ప్రతిభను కనబరిచి మీ యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలరని కోరుకుంటు నేటి ఈ కంప్యూటర్



కల్తీ యుగంలో ఆహార పోషకాహార విటమిన్ల లోపం వల్ల ఎంతోమంది ఆరోగ్య సమస్యల వల్ల సతమతం అవుతున్నారు ఏహాస్పిటల్ ఏడాక్టర్ దగ్గరికి వెళ్లిన వాళ్లు చెప్పే ఒకే ఒక్క బెస్ట్ మెడిసిన్ సర్వరోగ నివారణ వ్యాయామం కాబట్టిబీపీ, షుగర్, డయాబెటిస్,హార్ట్ఎటాక్ మొ రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయం సాయంత్రం ఆటలు వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా ఎముకలు కండరాలు దృఢంగా బలంగా తయారవుతారు కావున తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఆటలు కూడా ఆడే విధంగా ప్రోత్సహించాలి అని కొనియాడారు.

# అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజ,మహా చండీ హెూమం






కొడిమ్యాల, సెప్టెంబర్ 28: తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు సన్నిధిలో ఆదివారం రోజు మహా చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు హెూమంలో పాల్గొని మాతశక్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజ నిర్వహించి, దేవిమాతకు ప్రణామాలు సమర్పించారు. కార్యక్రమంలో కొమురవెల్లి రాకేష్, ఏనుగు ఆదిరెడ్డి, కాసం మునిందర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. భవానీ మాతలు, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వీణవంక నూతన ప్రెస్ క్లబ్ కార్యా వర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల నూతన టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకోగా, ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వీణవంక ప్రెస్ మిత్ర బృందం హుజురాబాద్ క్యాంప్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలుసుకొని, మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పూల గుచ్ఛాము అందజేస్తూ, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన వీణవంక ప్రెస్ కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# సిపిఐ పార్టీ ఆణిముత్యం సాబీర్ పాషాకి ఘన సన్మానం

**- అతి చిన్న వయసులోనే జాతీయ సమితి సభ్యులుగా ఎన్నుకోవడం భద్రాద్రి జిల్లాకు గర్వ కారణం**

**- జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, కరిసే, రత్నకుమారి**



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శేషగిరి భవన్లో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా కి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు, గుత్తుల శ్రీనివాస్, రమేష్, సుధాకర్ మరియూ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ కరిషరత్నకుమారి, టౌన్ సెక్రటరీ షాహిన్, ఆశ వర్కర్ కార్యదర్శి నిర్మల పాల్గొనడం జరిగింది.

# పోత్కేపల్లి లో మై భారత్ బ్లాక్ స్థాయి క్రీడలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 ఓదెల

మై భారత్ పెద్దపల్లి మరియు మల్లికార్జున యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓదెల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 అక్టోబర్ 1 తేదీల్లో పొత్కపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్లాక్ స్థాయి ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మండలాలకు చెందిన యువ క్రీడాకారులకు పలు పోటీలు నిర్వహించనున్నట్టు డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట రాంబాబు టోర్నీ నిర్వాహకులు మహేష్ ప్రకటనలో తెలిపారు రెండు రోజులపాటు బాలురకు వాలీబాల్ కబడ్డీ 400 మీటర్స్ రన్నింగ్ షాట్ పుట్ షటిల్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు రెండు మండలాలు చెందిన 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువకులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు ఈనెల 29 సాయంత్రం ఐదు గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకునే క్రీడాకారులు 7993604489. 8374947501 నెంబర్ లలో సంప్రదించాలన్నారు యొక్క క్రీడా పోటీలు పోత్కేపల్లి హై స్కూల్ నందు నిర్వహించబడును.

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

– బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 28.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపు కోవాలని. బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు.

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

– బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 28.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు.

## దుర్గామాత కానుకగా 5000 రూపాయల ఆర్థిక సహాయం..

– శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కర్ర హరిన్ రెడ్డి



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కోర్కాల్ గ్రామంలో తొలిసారిగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి దుర్గామాత అసోసియేషన్ సభ్యులకు 5000రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భవాని భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి .

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 28.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలి పాక గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపు కోవాలని. బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

– బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 28.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచివాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

ముధోల్: 28 సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)



మండలంలోని రాంటెక్ గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ, భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం వీరోచిత పోరా టం చేసిన గొప్ప యోధుడన్నా రు.యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎల్. దేవేందర్, మల్లేష్, బి. సాయినాథ్, ఎం. సాయినాథ్, శివకుమార్, బాపురావు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితులకు వెలిచాల బాసట

– దగ్గరుండి ఆసుపత్రికి తరలింపు..

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28

రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ యువకులకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బాసటగా నిలిచారు. ఆదివారం ఉదయం కొత్తపల్లి మండలం రానిపూర్ కు చెందిన ఇద్దరు యువకులు వినోద్ రెడ్డి అవినాష్ ద్విచక్ర వాహనం పై కరీంనగర్ కు వస్తుండగా కొత్తపల్లి శివారులో కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి కింద పడ్డారు.



దీంతో స్వల్పంగా గాయపడ్డారు. అదే సమయంలో కరీంనగర్ నుంచి కొత్తపల్లి ప్రజా కార్యాలయానికి వస్తున్న వెలిచాల రాజేందర్ రావు రోడ్డు ప్రమాదాన్ని గమనించి ఘటన స్థలం వద్ద ఆగారు. వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి వారిద్దరీని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తన కార్యాలయ సిబ్బంది ద్వారా తరలించారు. వారికి మెరుగైన వైద్య సేవలందించాలని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో రాజేందర్రావు మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తమను వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వెలిచాల రాజేంద్ర రావుకు వినోద్ రెడ్డి అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సద్దుల బతుకమ్మ పండుగ విశిష్టత

– కవి,లెక్చరర్ వైద్య.శేషారావు

కామారెడ్డి ,సెప్టెంబర్ 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బతుకమ్మ పండుగ తెలంగా ణకే పరిమితమైన ప్రకృతి పండుగ. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి 9 రోజులు జరుపుకుంటారు.తెలంగాణ ఉద్యమంలో దీని ప్రాధాన్యత పెరిగి రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నాం పువ్వులనే పూజించే విధానం ఈ పండుగ విశిష్టత.గత వెయ్యి సంత్సరాల నుండి బతుకమ్మను గౌరిగా పూజిస్తున్నారు తెలంగాణ ప్రజలు. వర్షాకాలం చివరలో శీత కాలం ప్రారంభలో వస్తుంది దసరా కు ఒక్కటి రెండు రోజు ల తేడాలో వస్తుంది.తెలంగాణ ఉద్యమంలో ఒక ఉత్తేజం కల్గించి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించింది.నేడు విదేశాల్లో సైతం ఆడుతున్నారు విమల అక్క వామపక్ష భావజాల0 ఉన్నవారు బడుగుల బతుక మ్మ ప్రాచుర్యంలోకి తెచ్చారు.ఒక్కప్పుడు రెడ్డిల బతుకమ్మ, కాపుల బతుకమ్మ ,కుర్మోళ్ల బతుకమ్మ అంటూ కులాల వారిగా ఉండేవి. కొన్ని కులాలు వారు ఎస్.సి ఎస్.టిలుఆడేవా రు కాదు.నేటి ఉద్యమ ఫలితం గా వారి వారి అస్తిత్వపు గీటు రాయిగా మరి బతుకమ్మ అందరి పండుగ అయింది ఈ పండుగకు రెండు కథలు ప్రాచు ర్యం లో ఉన్నాయి. బట్టు రాజు చోళ దేశాన్ని పారిపాలించే వారు అందులో ధర్మంతో కూడినవాడు. ఒక యుద్ధంలో అన్నికోల్పోయి భార్య సత్యవతితో అడవులకు వెళ్లినడు. మహాలక్ష్మిని తపస్సు





తో మెప్పించెను. అప్పుడు సాక్షిత్కరించిన లక్ష్మి నీకు ఏమి వరం కావాలని కోరింది.నీవే నా గర్భంలో జనించాలని కోరగాసమ్మతించి తదస్తూ అని ఆరోగ్యంగా బతుకమ్మ అని దివించింది. బతుకుమ్మ గా పిలుచుకొని తిరిగి వారి రాజ్యాన్ని పొంది ఆనందంగా జీవించారు క్రీస్తుశకం 997 వేములవాడ చాళుక్యులు పారిపాలించే వారు. వారు వేములవాడ రాజరాజేశ్వరుణ్ణి బాగా ఆరాధించే వారు ఆపదలో ఉన్న ప్పుడు వారు రాజేశ్వరి మాతను ప్రార్ధించేవారు. స్వయంగా క్రీస్తు శకం 1006 బారి శివ లింగాన్ని ప్రతిష్టించారు. నిజాం నవాబుల దురగతలను జాన పదుల రూపంలో స్త్రీలు పాడుకునేవారు. తమ శ్రమను హక్కులను లిపిలేని పాటలు జనపధాల రూపంలో పాడుకునేవారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బతుకమ్మ చీరల పంపిణీ, తెలంగాణ జాగృతి ద్వారా కవిత అద్వర్యంలో విశ్వవ్యాప్తితం అయ్యింది. ఈ పండుగ నేడు పోట పోటీగా జరుపుకుంటున్నారు. ఆరోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటే నేడు బతుకమ్మ ఆడే తీరే మారింది. డి.జె పాటలకు అనుగుణంగా విభిన్న స్టెప్పులతో ఆడుతున్నారు. చింత పండు పులుపుసద్ది, కరియలు, కొబ్బరి సద్ది వీలును బట్టి 5 రకాల సద్దులు చేస్తారు. అష్టమి రోజు గ్రామ కూడలిలో పేర్చి ఊర్లో డప్పు చప్పట్లతో బతుకమ్మలు ఒకదగ్గర పెట్టి ఆడి గ్రామ చెరువులో నిజ్జనం చేసి ముత్తైదువులు ఒక్కరు ఒక్కరు వాయినాలు ఇచ్చు కుంటారు. పెళ్లి అయిన ఆడపిల్లలను ఇంటికి అతితులుగా పిలుచుకొని చీర సారె పెడతారు. ఒక అస్తిత్వ ప్రతికై ప్రకృతి ఎన్నో ఇచ్చింది తిరిగి దానికే ఇవ్వాలి అనే స్పృహను బతుకమ్మ తెలుపుతుంది. బతుకు నేర్పే అమ్మ బతుకమ్మ. రేపటి తారనికి జాగ్రత్తగా నేర్పుదాం ఆరోగ్య, ఐశ్వర్య, ఉద్యమ, సంస్కృతి నేపథ్య0 గల బతుకమ్మ సాంఘిక అసమానతలకు దూరంగా సమాజాన్ని ఏకత్వానికి తెచ్చింది అనేదానిలో సందేహం లేదు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ మంకమ్మ తోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి మానేర్ స్కూల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాననీయ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారం



గా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. ఎన్నో విదేశీ శక్తులు మన దేశ ఐక్యతను దెబ్బ తీయాలని అలాగే మన అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. సామాజిక పరివర్తన మరియు దేశ అభివృద్ధి కొరకు భారతీయులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమ రసత, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, మరియు పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్ట బోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోడ్డు స్వప్నాలు శాఖలో పని చేసి రిటైర్ అయిన శ్రీ ఎరుకల రమేష్, పురప్రముఖులు, మరియు స్వయంసేవకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పార్టీ ఫిరాయింపులు

కామారెడ్డి ,సెప్టెంబర్ 28, (తెలంగాణ జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో పార్టీ కండువలు మార్చే నాయకులు పది రోజుల్లోనే ఎంపిటిసి జెడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ పడనుంది అనే సమాచారం కారణంగా రిజర్వేషన్ల ప్రక్రియలో రిజర్వేషన్లు ఎలా వస్తాయో అని గ్రామస్థాయి నుండి మండల స్థాయి నాయకులు వాళ్లకు అనుకూలంగా ఉండే గ్రామ ప్రజలను వెంట వేసుకుని వెంట వేసు కొని పార్టీలు ఫిరాయింపు మొదలుపెట్టారు. అధికార పార్టీ అయినా ప్రతిపక్ష పార్టీ అయినా వాళ్ల ఆధీనంలో ఉండాలని జరగబోయే ఎలక్షన్స్‌లో వాళ్లదే



అధికారం కావాలని నేతల ప్రయత్నం మొదలు పెట్టారు అగ్ర నేతలు దీన్ని గుర్తించి. పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకు చాలా సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన వాళ్లకు సపోర్ట్ గా నిలవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు సమయానుకూలంగా కండు వాళ్లు మార్చే నాయకులను అక్కున చేర్చుకుంటే ప్రజలు కచ్చితంగా తిప్పి కొడతారు. ఈసారి మాత్రం ఎలక్షన్లో పనిచేసే నాయకునికి పట్టం కట్టాలని ప్రజలు ఒక నిబంధనతో ఉన్నట్టు తెలుస్తోంది లోకల్ ఎలక్షన్‌లో సత్తా చాటుకోవాలని చూస్తున్నా ప్రముఖ పార్టీలు ప్రజాభిప్రాయం మేరకు ఎంపీటీసీ టికెట్లు ఇవ్వాలని గ్రామ సర్పంచులను కూడా ప్రజలకు సేవ చేసే నాయకునికి సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉన్నది.

# అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28:

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 14వ డివిజన్ పరిధిలో సాయి బృందావనం ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, రంగరాయ ప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 14 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బ శ్రీను, ఎన్ఎంసి యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్, యువకులు చెన్న కేశవ్, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్‌కు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:





భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున భగత్ సింగ్ జయంతి వేడుకలను కరీంనగర్లోని భగత్ నగర్ చౌరస్తా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడన్నారు. శౌర్యానికి, పరాక్రమానికి అద్వితీయ ప్రతీకగా భగత్ సింగ్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ప్రజల్లో రగిలించి, స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని రగిలించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అని కొనియాడారు. తన 23ఏళ్ల వయసులో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఉరి తీయబడినప్పటికీ తన ఆశయాలను, సిద్ధాంతాలను చంపలేరని చాటి చెప్పిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అని తెలిపారు. భగత్ సింగ్ దేశభక్తి కి, త్యాగానికి ప్రతీకగా నిలిచారని, ఆయన స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మేయర్ సునీల్ రావు, నాయకులు నాంపల్లి శ్రీనివాస్, అడిచర్ల రాజు, గుంజేటి శివ,గాయత్రీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

# బురద రాఘపురంలో సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:





ఏనుకూరు మండలంలోని బురద రాఘపురం గ్రామంలో వైరా నియోజక వర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సిసి రోడ్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసేమన్నారు. రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. రాబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీని ముందంజలో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే ఆదివారం నాడు వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా గుగ్గులోత్ లచ్చిరాం ను శాలువా కప్పి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోత్ లచ్చిరాం మాజీఎంపీటీసీ మేడ ధర్మారావు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం జరిగిన సత్తుపల్లి పట్టణంలో జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణం రాణి సెలెబ్రేషన్స్ లో జరిగిన సత్తుపల్లి పట్టణం తోట వెంకట్రావు వీధికి చెందిన మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్నేహితులు చిన్నంశెట్టి రవి, ప్రమోదిని వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా దంపతులు రామనగరం గ్రామంకు చెందిన అత్తిలి వెంకటి, భద్రమ్మ కుమారుడు వివాహం లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో జరుగగా పాల్గొని నూతన దంపతుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మలిరెడ్డి మురళి రెడ్డి, రామిశెట్టి శ్రీను, ఫయాజ్, మొరిశెట్టి సాంబశివరావు, దాసరి చిట్టి, మట్టా దయానంద్ స్నేహితులు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# పోట్రు సావిత్రమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

కల్లూరు, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని ఎర్రబోయిన పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బత్తుల రాము అమ్మమ్మ పోట్రు సావిత్రమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం ఎర్ర బోయినపల్లి గ్రామానికి చేరుకొని పొట్రూ సావిత్రమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం బత్తుల రాము కుటుంబాన్ని ఆమె మరణానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. అనారోగ్యంతో హాస్పటల్లో వైద్యం పొందుతూ లక్షల రూపాయలు వెచ్చించిన అప్పటికి కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిలించి వెళ్లిపోవడం తో కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,ఎస్ ఐ హరిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రూ అర్జున్ రావు, పోట్రు సత్యం, ఏఎంసి డైరెక్టర్ దొడ్డపు నేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ బండి శ్రీనివాస రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకుపాటి రాంబాబు, నల్లగట్ల పుల్లయ్య, మాజీ ఎంఈఓ కాకర్ల రంగారావు, కొలకపోగు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తన స్నేహితుడు డిప్యూటీ కలెక్టర్‌గా సెలెక్ట్ కావడం తమకెంతో సంతోషాన్ని కలిగించింది దుర్గ ప్రసాద్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని చదువుకొని తన స్నేహితుడు మురళి డిప్యూటీ కలెక్టర్గా ఎంపిక కావటం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని తన స్నేహితుడు దుర్గా ప్రసాద్ ఆదివారం తన ఆనందాన్ని వ్యక్త పరిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల విడుదల చేసినటు వంటి గ్రూప్ వన్ ఫలితాలలో పట్టణానికి చెందిన మురళి డిప్యూటీ కలెక్టర్గా ఎంపిక కావటం పట్ల సక్సెస్ అంటే ఈ విధంగా ఉంటుందని చెప్పి నిరూపి ంచినటువంటి మురళీకి తమ అభినందనలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. తన తల్లి ఎన్నో కష్టాలు పడి పారిశుద్ధ్య కార్మికురాలుగా తమ బిడ్డలు ప్రయోజకులు కావాలని పడరాని కష్టాలు పడినటువంటి తల్లికి ఒక బిడ్డగా రుణం తీర్చుకునే అవకాశం మురళి ఇచ్చారని సక్సెస్ అంటే ఎట్లా ఉంటుందని చెప్పి నిరూపించినటువంటి మురళి ధన్యజీవని దుర్గ ప్రసాద్ చెప్పారు.రానున్న కాలంలో మురళి మరిన్ని ఉన్నతమైనటువంటి ఉద్యోగ పదోన్నతిని పొందాలని ఆయురారోగ్యాలతో ఉండాలని నిండునూరేళ్లు వర్ధిల్లాలని ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ ఆకాంక్షిస్తూ మురళీక ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.

# స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి - SFI DYFI.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 28.




స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చచాలని DYFI జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, SFI జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించి పరాయి దేశ పాలనను సహించని విప్లవ యోధుడు భగత్ సింగ్ అని అన్నారు . తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్లమెంటుపై దాడి చేసి నల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాడిన నిప్పు కనం భగత్ సింగ్ అని వారి యొక్క పోరాట చరిత్ర, ఆయన యొక్క జీవిత చరిత్ర బావి తరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం పాఠ్యాంశాలలో చేర్చాలని,వారి సేవలను గుర్తించి వెంటనే భారత రత్న అవార్డు ఇవ్వాలని అన్నారు.నేటి యువత భగత్ సింగ్ స్ఫూర్తి తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ద్యానబోయిన యాదగిరి నాయకులు అనగంటి గణేష్,తుర్కపల్లి సాయి,బుగ్గ ఉదయ్,సాయి, భోనగిరి సాయి, నరేష్, ఉదయ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ నరసాయిగూడెం గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 28.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నర్సాయిగూడెం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని.బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

# హిందు వాహిని ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి



ముధోల్, 28 సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద హిందు వాహిని ముక్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో 118వ భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ భారత యువత గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి మహనీయులన్నారు., బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన విప్లవ వీరుడని అతి చిన్న వయసు లో ప్రాణాల సైతం తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగవత్ సింగ్ అని కొనియాడారు. యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, నాయకులు తాటివార్ రమేష్,కోరి పోతన్న, లడ్డు పోతన్న, హిందు వాహిని కార్యకర్తలు రాంకీ,సాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని రేచర్ల గ్రామంలో శ్రీ శ్రీ సత్తమ్మ తల్లి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

# ఎంపీటీసీ రేసులో ఊటుకూరి రంజిత్

సెప్టెంబర్ 28 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)



కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ఊటుకూరు రంజిత్ తన సొంత గ్రామ ప్రజలందరికీ ప్రజాసేవ కార్యక్రమం లో గ్రామ సమస్యలపై అనునిత్యం ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసు కుంటూ అధికారులకు ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కర్తవ్యాన్ని బాధ్యతగా చేపడ తాను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రధాన అను సరుడిగా రాజకీయ ప్రస్థానంలో కొనసాగుతూ సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామంలో ఉన్న కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ ముందుకు కొనసాగు తాను ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గెలుపుకు ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తూ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాను. మంత్రి పొంగులేటి ప్రధాన అనుసరుడిగా రాబోయే పెద్దగోపతి ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజల మద్దతు భారీగా నిలుస్తుందని గ్రామ ప్రజలు మద్దతు ఇచ్చి నాకు రాబోయే ఎంపీటీసీ పెద్దగోపతి ఎన్నికల్లో గెలిపిస్తారని ఊటుకూరు రంజిత్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



సత్తుపల్లి, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

భారతజాతి ముద్దుబిడ్డ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం సత్తుపల్లి పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న కుల ,మత, ప్రాంతీయ రాజకీయాల వల్ల యువత పెడదారి పడుతోందని,స్వచ్ఛమైన రాజకీయాల కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీ దేవి మాతా అలంకరణలో అమ్మవారి దర్శనం





గొల్లపల్లి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఏడో రోజు శ్రీ మహా చండీ దేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. గోధుమ రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన పాయసం, పూర్ణాలు సాయంత్రం నేతి గారెలు నైవేద్యం సమర్పించారు. బ్రహ్మ శ్రీ తిప్పర్తి సత్య చార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో సప్తశతి పారాయణం, రుద్రహవనం. సాయంత్రం కుంకుమార్చన పూజలు, అనంతరం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మంగళహారతి,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్, ఆకాష్, పవన్, పెద్దయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యాన్ని సవాల్ చేసిన యువకులు- సొంత డబ్బులతో బతుకమ్మ తెప్పకు రంగులు



కొడిమ్యాల, సెప్టెంబర్ 28: తెలంగాణ పత్రిక,

కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించాల్సిన బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ తెప్పకు సంబంధించి అధికారుల నిర్లక్ష్యం. బతుకమ్మ పండుగ సమీపిస్తున్నా తెప్పకు ఎలాంటి రంగులు వేయకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గ్రామ యువకులు ముందుకొచ్చి, రాచకొండ చంద్రమోహన్ ఆధ్వర్యంలో స్వయంగా సొంత డబ్బులతో బతుకమ్మ తెప్పకు అందమైన రంగులు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పండుగకు ఏర్పాట్లు అధికార యంత్రాంగం నుండి రావాల్సిన వేళ, గ్రామ యువకులు బాధ్యత తీసుకుని సంప్రదాయాలను కాపాడుతున్న తీరు గ్రామంలో ప్రశంసలకు పాత్రమవుతోంది.

# పోలీస్ కొత్త బాస్ నేరస్తుల గుండెల్లో రైళ్లు

- వరంగల్ యాసిడ్ దాడి నుంచి...
- షాద్ నగర్ దిశా ఎన్‌కౌంటర్ వరకు..
- సజ్జనార్ సంచలన ట్రాక్ రికార్డ్ ఇదే..!

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్28 తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ల బదిలీలు చేసింది. ఇందులో భాగంగా ఐపీఎస్ సజ్జనార్ హైదరాబాద్ కమిషనర్ లను నియమించింది. పోలీస్ డిపార్ట్మెంట్లో సజ్జనార్‌కు అంటూ ఓ ట్రాక్ రికార్డ్ ఉంది.ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ గా పేరున్న ఆయన కొన్నాళ్ల పాటు ఖాకీ చొక్కా వదిలి ఆర్టీసీ ఎండీగా కూడా పని చేయాల్సి వచ్చింది. మళ్లీ ఇప్పుడు హైదరాబాద్ పోలీస్ బాస్ గా మరోసారి లాఠీ పట్టుకోబోతున్నారు. ఆ నేపథ్యంలో ఆయన ట్రాక్ రికార్డ్ పై స్పెషల్ స్టోరీ. ఐపీఎస్ సజ్జనార్ ఈ పేరు వింటే నేరస్తులు, రేపిస్టుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుంటాయి. ఎందుకంటే ఆయన ఎన్కౌంటర్ స్పెషలిస్ట్. సంచలనం సృష్టించిన వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీ యువతులపై యాసిడ్ దాడి, హైదరాబాద్ సమీపంలో జరిగిన దిశా రేప్.. ఈ రెండు కేసుల్లో ఆయన హాయంలో ఏడుగురు నేరస్తులు ఎన్కౌంటర్ లో హతమయ్యారు. ఆ తర్వాత ప్రభుత్వం ఆయనను టీఎస్ ఆర్టీసీ ఎండీగా నియమించింది. అక్కడ కూడా తనదైన మార్క్ చూపిన సజ్జనార్.నాలుగేళ్ల తర్వాత ఆయన మళ్లీ యూనిఫాం వేయనున్నారు. ఇటీవల హైదరాబాద్ లో క్రైమ్ రేటు విపరీతంగా పెరిగిపోయింది. అందుకే ప్రభుత్వం సజ్జనార్ కు మళ్లీ లాఠీ చేతికిచ్చిందన్న చర్చ సాగుతోంది.

**వరంగల్ ఎన్కౌంటర్...**

2008లో వరంగల్ ఎస్పీగా ఉన్నప్పుడు, ఇంజనీరింగ్ విద్యార్థినులపై యాసిడ్ దాడి చేసిన ముగ్గురు నిందితులను సజ్జనార్ ఎన్కౌంటర్లో లేపేశారు. ఆ టైంలో ఆయనపై పెద్ద ఎత్తున ప్రసంశలు వచ్చాయి. నిందితులు క్రైమ్ సీన్ రీక్రియేషన్ సమయంలో తప్పించుకునే ప్రయత్నంలో పోలీసులపై దాడి చేశారు. పోలీసుల ఆత్మరక్షణలో ఎన్కౌంటర్ జరిగింది. ఈ సంఘటనతో 'ఎన్కౌంటర్ స్పెషలిస్ట్' అనే ట్యాగ్ సజ్జనార్ కు వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసిన పని సామాన్య ప్రజలు మెచ్చుకున్నారు.

**షాద్ నగర్ దిశ కేసు...**



2018 మార్చిలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా నియమితులైన సజ్జనార్ క్రైమ్ రేట్ తగ్గించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు, పిల్లల సేఫ్టీ, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీపై ఫోకస్ చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలు తీసుకువచ్చారు. 2019, నవంబర్ 27న జరిగిన వెటర్నటీ డాక్టర్ దిశ హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మహబూబ్ నగర్ చెందిన మహ్మద్ ఆరిఫ్ పాషా,జొల్లు శివ, నవీన్, చెన్నకేశవులు షాద్ నగర్ ఓఆర్ఆర్ టోల్గేట్ సమీపంలో దిశాను అత్యాచారం చేసి, హత్య చేశారు. మృతదేహాన్ని షాద్ నగర్ మండలం చటాన్ పల్లి జాతీయ రహదారిపై ఉన్న వంతెన కిందకు తీసుకెళ్లి డీజిల్ పోసి నిప్పంటించారు. ఈ కేసు రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైంది. స్పాట్లో ఎలాంటి ఆధారాలు దొరక్కపోయినా ఈ కేసు సజ్జనార్ వారం రోజుల్లోనే ఛేదించారు. నిందితులను పట్టుకొని అరెస్ట్ చేసి ఆధారాలు సేకరించారు. ఈ కేసులో నిందితులను ఉరి తీయాలని, ఎన్కౌంటర్ చేయాలని ప్రజల నుంచి భారీగా డిమాండ్లు వచ్చాయి. పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. నిందితులను తీసుకువెళ్తున్న వాహనంపై రాళ్ల దాడి కూడా జరిగింది. ఈ రేప్ అండ్ మర్డర్ కేసుతో తెలంగాణ సమాజం మొత్తం అట్టుడికిపోయింది.2019 డిసెంబర్ 6న తెల్లవారుజామున పోలీసులు సీన్ రీక్రియేషన్కు తీసుకెళ్లారు.తప్పించుకు పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితులు ఎన్కౌంటర్లో చనిపోయారు. సీన్ రీకన్స్ట్రక్షన్ చేస్తుండగా తమ వద్ద ఆయుధాలు తీసుకుని పారిపోయేందుకు యత్నించగా, నిందితులపై కాల్పులు జరిపినట్లు పోలీసుఉన్నతాధికారులు తెలిపారు. సీపీ సజ్జనార్పై ప్రసంశలు వెల్లువెత్తాయి. ఆ ఎన్కౌంటర్ను చాలా మంది సపోర్ట్ చేశారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నారని హ్యూమన్ రైట్స్ గ్రూపులు విమర్శించాయి. పలు మానవ హక్కుల సంఘాలు, ఎన్జీవోలు బూటకపు ఎన్కౌంటర్ అని కోర్టును ఆశ్రయించాయి.

**సిర్పూర్కర్ కమిషన్...**

ఈ ఎన్కౌంటర్పై సుప్రీంకోర్టు 2019 డిసెంబర్ 12న ముగ్గురు సభ్యులతో న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి ఆర్నెళ్ల గడువు విధించింది. దిశా నిందితుల ఎన్కౌంటర్ కేసులో క్షేత్రస్తాయిలో సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ వీఎస్ సిర్పూర్కర్, జస్టిస్ పీఎస్బీ రేఖ,డాక్టర్ డీఆర్ కార్తికేయన్తో కూడిన కమిషన్, సుప్రీంకోర్టుకు సమర్పించిన 387 పేజీల నివేదికలో పలు కీలక విషయాలను వెల్లడించింది. దిశా నిందితుల ఎన్కౌంటర్ బూటకమని తమ నివేదికలో స్పష్టం చేసింది. 10 మంది పోలీసులపై హత్య కేసు పెట్టి విచారణ జరపాలని సిఫార్సు చేసింది. మృతుల్లో ముగ్గురూ మైనర్లేనని కమిషన్ వెల్లడించింది. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిషన్ ముందు 2021లో సజ్జనార్ విచారణకు హాజరయ్యారు.తర్వాత ఆయన్ని రాష్ట్రప్రభుత్వం ఆర్టీసీ ఎండీగా బదిలీ చేసింది. ఆ టైంలో ఆయకు అది పనిష్మెంట్ అని చాలామంది అనుకున్నారు.

**ఫ్యామిలీ లైఫ్....**

సజ్జనార్ పూర్తి పేరు విశ్వనాథ్ చన్నప్ప సజ్జనార్. 1968 అక్టోబర్ 24న కర్ణాటకలోని హుబ్బళ్ళిలో జన్మించారు. లయన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రాథమిక విద్య, జె.జి. కాలేజ్ ఆఫ్ కామర్స్ నుంచి బి.కామ్,కౌసలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. 1996లో సివిల్స్ పరీక్షలో విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ క్యాడర్లో ఐపీఎస్ గా చేరారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇక్కడే కొనసాగారు. ఆయనకు భార్య అనుప సజ్జనార్,ఇద్దరు పిల్లలు ఉన్నారు. సజ్జనార్ కెరీర్ మొదట్లో జనగామ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్గా ప్రారంభించారు. తర్వాత వివిధ పదవుల్లో కీలక పాత్రలు పోషించారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డీఐజీ), స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా మావోయిస్ట్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడంలో కీలకంగా వ్యవహరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కండి

- గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎన్నికలు నిర్వహించాల్సిందే.
- ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చూడాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కరీంనగర్ జిల్లాలో కైవసం చేసుకోవడం కోసం సిపిఐ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు కూడా అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్ ఎంపీటీసీ స్థానాల పదవీ కాలం ముగిసి దాదాపుగా 20 నెలలు అవుతుందని,



73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని చట్టం ఆమోదించినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోక అభివృద్ధి కుంటుపడిందని, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన వేల కోట్ల రూపాయల నిధులు నిలిచిపోయాయని అన్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన పూర్వపరాలను, విధి, విధానాలను, పరిపాలనను, అభివృద్ధిని తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక కమిటీ బృందాన్ని కేరళ రాష్ట్రానికి పంపించి అధ్యయనం చేయించాలని సూచించారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 28 అంశాలు పంచాయతీరాజ్‌కు అప్పగించాలని, 18 అంశాలు మున్సిపాలిటీ లకు అప్పగించాలన్నారు. స్థానిక సంస్థలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిన తరుణంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం సంతోషకరమైనదే, అలాగే ఎస్సీ ఎస్టీలకు కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించి వారికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని వెంకటరెడ్డి అన్నారు. స్వపరిపాలనలో అధికారులు స్పెషల్ ఆఫీసర్ల పాలనకు, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల పరిపాలనకు తేడా ఉంటుందని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికకాబడిన ప్రజా ప్రతినిధులు ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, దేశానికే పట్టుకొమ్మలు గ్రామాలని మహాత్మా గాంధీ కలలుగన్నారని దానిని నిజం చేసేందుకు పరిపాలకులు ముందుండాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు యావత్ సిపిఐ శ్రేణులు సిద్ధమై అత్యధికంగా ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను గెలుచుకునేందుకు ఇప్పటి నుండి అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు, ఎన్నికల కార్యాచరణను రూపొందించుకొని ముందుకు పోవాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, బత్తుల బాబు, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య, వివిధ మండలాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపురూప కలయిక గీతాంజలి విద్యాలయం 2004-2005 పదవ తరగతి బ్యాచ్

కల్లూరు సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువుల చెట్టు నీడలో అంటూ ఖమ్మం జిల్లా కల్లూరు గీతాంజలి హై స్కూల్లో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు కల్లూరు పట్టణంలో నక్షత్ర రెస్టారెంట్ లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు వివిధ గ్రామాల, పట్టణాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు ఒకరినొకరు ఆ లింగం చేసుకొని నిక్ నేమ్‌తో పిలుచు కున్నారు వారందరూ చదువుకున్న రోజులలో చేసిన అల్లర్లు, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ



సుమారు 20 సంవత్సరాలు తర్వాత మనమందరం ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అంటూ ఆనందభాష్పాలతో పండుగ వాతావరణంలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. వివిధ హెూదాలో పూర్వ విద్యార్థులు స్థిరపడి ఉన్నారని ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.



తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ, చిన్ననాటి రోజుల్లో ఆడుకున్న ఆటలు, సాధించిన విజయాలను చెప్పుకుంటూ ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం రోజును ఒక అమూల్యమైన రోజుగా జీవితంలో మర్చిపోని రోజు అని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## దూళికట్ట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

- రూ. 12 కోట్లతో దూళికట్ట నుండి ర్యాకల్ దేవుపల్లి వరకు నూతన డబల్ రోడ్డు శంకుస్థాపన.
- గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుంది
- గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతన బి.టి రోడ్ల సదుపాయం.
- అభివృద్ధి, సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధి.
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో రూ. 29లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకు స్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు అనంతరం రూ. 12 కోట్ల నిధులతో దూళికట్ట నుండి ముప్పిటితోట మీదుగా ర్యాకల్ దేవుపల్లి గ్రామం వరకు నూతన బి.టి డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన తదుపరి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనులు ప్రారంభించి వారందరికీ ప్రిసైడింగ్ పత్రాలను అందజేశారుఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.అభివృద్ధి మరియు సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధితో ఉంటుందని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధిపై దృషి సారించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి నియోజకవర్గంలో గొప్ప స్థాయిలో నిధులు మంజూరు చేపించి గ్రామాలను అనుసంధానం చేస్తూ మండల కేంద్రాలకు అలాగే మండల కేంద్రాలను అనుసంధానం చేస్తూ జిల్లా కేంద్రానికి నూతన రోడ్లను నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటిగా నెరవేరుస్తుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి పథంలో ప్రజలందరూ నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిజన ఆంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల నిరసన

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




జిల్లాలో గిలాజన ఆంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమ సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమం నిర్వహించారు. “డైటీ వేతనాలు, కాంట్రాక్ట్ వర్కర్ల సమస్కరణ” వంటి ప్రధాన డిమాండ్లను ఉటంకిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ, వేతనాలు తక్షణమే చెల్లించాలి జిల్లావారీగా గిలాజన వేతన సమస్యలు పరిష్కరించాలి—ంట్రాక్ట్ వర్కర్లను క్రమబద్ధీకరించాలి అనే అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, డైటీ వర్కర్లు, కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొని నినాదాలతో ప్రభుత్వాన్ని ఉద్దేశించి తమ డిమాండ్లు వ్యక్తం చేశారు.

## పంట పొలంలో కరెంటు వైర్ పెట్టి ఒక వ్యక్తి మృతికి కారణమైనటువంటి వ్యక్తుల రిమాండ్

తెలంగాణ పత్రిక-బోథ్ ప్రతినిధి- సెప్టెంబర్ 28 :-



ఇచ్చోడ మండలంలోని బాబ్జీపేట్ గ్రామం గల సదుమాకే సంతు బాయ్ రోల్ మామడ గ్రామం తన తండ్రి అయినటువంటి మెండడి రంబు అనే వ్యక్తి 20 తారీకున కనిపించకుండా పోయి ప్రమాదవశాత్తు కరెంటు వైర్ తగిలి చనిపోయాడని తెలిసినదిగా ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది. దర్యాప్తులో భాగంగా ఇట్టి కరెంటు వైర్ ను చిక్రామ్ పాండు గ్రామం బాబ్జీపేట్ అను వ్యక్తి పెట్టడం జరిగినది. విచార రణలో భాగంగా చిక్రం పండు అడవిపందులకు రక్షణగా కొరకై అతి ప్రమాదమైన కరెంటు వైర్ ను ఏర్పాటు చేసినాడు. ఇట్టి కరెంటు వైర్ ముట్టినట్లయితే చనిపోతారని తెలిసి కూడా తను కరెంట్ వైర్ ను తన పొలంలో ఏర్పాటు చేసి మండాడేరంబు మృతికి కారమైనడు మరియు అట్టి శవం దొరికినట్లైతే అతనిపై కేసు అవుతుందని అట్టి శవాన్ని మాయం చేయాలని తన బామ్మర్ది అయినటువంటి మండాడి ఈశ్వర్ యొక్క సహాయం తీసుకుని అట్టి శవాన్ని కడం వాగులో వేయడం జరిగింది. పూర్తి విచారణ అనంతరం చిక్రం పాండు పాండురంగ్, మండాడి ఈశ్వర్ లను ఆదివారం రోజు రిమాండ్ పంపడం జరిగినది. ఎవరైనా రైతులు పంట రక్షణ కొరకై ప్రమాదకరమైనటువంటి కరెంటు వైర్లు పెట్టినట్లయితే వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఇచ్చోడ సీఐ బి రాజు తెలిపినారు.

## కోటితో మహాలక్ష్మిలుగా దుర్గామాతలు

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (తెలంగాణ పత్రిక)





నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రంలో రెండు చోట్ల అమ్మవార్లు మహాలక్ష్మి అవతారాన్ని ఎత్తారు.. నందిపేట సుభాష్ నగర్ లో దుర్గా దేవి మహాలక్ష్మీ అవతారాన్ని పురస్కరించుకొని ఒక కోటి 52 లక్షల 52,611 రూపాయలతో అలంకరణ చేశారు.. లక్ష్మి కటాక్షం సిద్ధిరస్తు అంటూ దీవించారు.. మరోవైపు నందిపేట్ పాతూరులో రూపిని దుర్గామాత శ్రీ మహాలక్ష్మి అవతారం సందర్భంగా ఒక్క కోటి 11 లక్షలతో అమ్మవారిని అలంకరించారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతేడాది ఒక కోటితో అలంకరణ చేయడం జరిగింది.. ఈ సంవత్సరం ఒక కోటి 11 లక్షలతో అలంకరించి భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగిందని చెప్పారు. గ్రామాల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం మా యొక్క భాగ్యంగా భావిస్తున్నామనీ ఆనందం వ్యక్తం చేశారు.. సహకరిస్తున్న కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు ప్రతి ఒక్కరికి పేరు పోయిన ధన్యవాదాలు తెలిపారు. ఓంకార్ రూపిని దుర్గాదేవి అధ్యక్షులు నాగ ప్రశాంత్. ఉపాధ్యక్షులు ఎర్రం ప్రవీణ్. నాడిసెరాం సాయికుమార్. క్యాషియర్ కోహినూరు అనిల్. బోడిగేపు విజయ్. మాజీ జెడ్పిటిసి ఎర్ర ముత్యం. కొత్తూరు భరతు ఎర్రంబోజేందర్ ఎర్రన్న శంకర్ కంఠం నరేష్ ఎర్రం చిన్న ముత్యం కంఠం రాజు. బంగ్లా ప్రవీణ్ చిల్వేర్ లడ్డు చాట్ల సాగర్ గాండ్ల సంతు కమిటీలో అమ్మవారి కమిటీలో ఉండి సేవ చేసుకుంటున్నారు..

## గురుకులాలలకు నిత్యవసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపేసిన ప్రభుత్వం

-ఆరు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )



నెలల తరబడి బిల్లులు పెండింగ్ పెడితే, గురుకులకు ఆహార పదార్థాలు ఎలా సప్లై చేస్తారు? పిల్లలకు నాణ్యమైన భోజన ఎలా అందిస్తారు? కల్తీ ఆహారంతో గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలై ప్రాణాలు వదులుతుంటే ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం శోచనీయం. గురుకుల విద్యార్థులు పస్తులు ఉండకూడదన్న బాధ్యతతో కాంట్రాక్టర్లు అప్పులు తీసుకొచ్చి మరీ భోజనాలు పెడుతున్నారు. ఆ అప్పులు క్రమంగా పెరిగి, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నాయి. సుమారు 5000 మంది సరఫరాదారులకు బతుకమ్మ, దీపావళి పండగ సంబరం లేకుండా చేయడం దుర్మార్గం. అధికారులను కలిసి బిల్లులు చెల్లించాలని గోడు వెళ్ల బోసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కదలిక లేదు ఇప్పటికైనా కళ్ళు తెరిచి 6 నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, గురుకుల పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## పెద్దమునగాలలో మహా అన్నదాన కార్యక్రమం



సెప్టెంబర్ 28 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొణిజర్ల మండలం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా చర్చి సెంటర్ లో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికిపల్లి శ్రీను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రతి సంవత్సరం చర్చి సెంటర్లో దీవినవ రాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజారావు, చిన్ని సోల శీను, కావూరి అప్పారావు, పరికపల్లి బిక్షం, డేగల వెంకటేశ్వర్లు, రాజారావు, నారాయణ, లాలయ్య, శంకరయ్య, గన్నారపు అప్పారావు, నల్లమోతు కృష్ణార్జు నరావు తదితరులు మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పొలాస్తేశ్వర ఆలయ కమిటీకి మూడోసారి ఛైర్మన్‌గా కొండల్ రావు - ఘన సత్కారం



కొడిమ్యాల, సెప్టెంబర్ 28: తెలంగాణ పత్రిక

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లిలో శనివారం బృందావనం రిసార్ట్ మర్రిపల్లి కొండలరావు జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలోని శ్రీ పౌలాస్తేశ్వర స్వామి ఆలయ కమిటీ నియామకంలో ఆలయ చైర్మన్ గా మూడోసారి నామినేట్ అయిన మర్రిపెల్లి కొండల్ రావు శ్రీ పౌలాస్తేశ్వర స్వామి ఆలయ కమిటీకి మూడోసారి ఛైర్మన్‌గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా నాచుపల్లిలోని బృందావనం రిసార్ట్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో మాజీ చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్,హిమ్మత్ రావుపేట్ మాజీ సర్పంచ్ పునుగొట్టి కృష్ణారావు, మల్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు. ఇతర నాయకులు పాల్గొని కొండల్ రావును శాలువాతో సత్కరించి, హార్దికంగా అభినందించారు.పదవిలో మూడోసారి కొనసాగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రముఖులు ప్రశంసించారు.

## గ్రూప్-1 సివిల్ డీఎస్పీగా ఎంపికైన వెంకట్ దీప్‌ను అభినందించిన కాట సుధా శ్రీనివాస్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక



గ్రూప్-1 పరీక్షల్లో 141వ ర్యాంక్ సాధించి సివిల్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్న వెంకట్ దీప్‌ను బీరంగూడలోని ఆయన నివాసంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ స్వయంగా వెళ్లి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుధా మాట్లాడుతూ మన ప్రాంతం నుంచి ప్రతిభావంతులైన యువకులు గ్రూప్-1 వంటి అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయాలు సాధించడం గర్వకారణం. వెంకట్ దీప్ విజయంతో యువతలో మరింత స్ఫూర్తి, ఉత్తేజం కలుగుతుంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల ఆదరణ పొందాలని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొని వెంకట్ దీప్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వెంకటరావుపేటలో ఘనంగా బోనాల పండుగ



మల్లాపూర్ సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా బోనాల పండుగ నిర్వహించుకున్నారు దీనిలో పోతరాజుల విన్యాసాలు మరియు అమ్మవారి వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాడి పంటలు పశువులు పిల్లలు అందరు క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ తోట తిరుపతి మరియు వైస్ ప్రెసిడెంట్ లింగాల లక్ష్మారెడ్డి క్యాషియర్ మిట్టపల్లి శ్రీనివాస్ యూత్ సభ్యులు మాల స్వాములు మాతలు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి చిత్రపటానికి పాలాభిషేకం



బుగ్గారం మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ శనివారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ బుగ్గారం ఎక్స్ రోడ్ నుండి బుగ్గారం మండల కేంద్ర వరకు ఉన్న శిధిల వ్యవస్థలో ఉన్న బీటు రోడ్డు ని చూసి తక్షణమే దీనికి మరమ్మతులు చేపించాలని ఆదేశించడంతో అదే రోజు మరమ్మతులు చేశారని, అదేవిధంగా బుగ్గారం ఎక్స్ రోడ్ నుండి సిరికొండ వరకు డబుల్ రోడ్డు తక్షణమే మంజూరు చేపించి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ,నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, మాజీ సర్పంచులు తాంద్ర సత్యనారాయణ రావు, అయిల్నేని సురేందర్ రావు,సంతోష్ రావు, నాయకులు తాడేపు లింగన్న, జంగ శ్రీనివాస్, బండారి మహేష్, మరిపెల్లి రవీందర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, నగునూరి చిన్న రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జివిబిఎల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:




జివిబిఎల్ సభ్యుల కుటుంబ సభ్యుల తో కరీంనగర్ లోని వి కన్వెన్షన్ హాల్‌లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సభ్యులు ఆటపాటలతో సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ప్రత్యేక ఆకర్షణగా 11 రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ అందరినీ ఆకట్టుకుంది. వాసవి వనిత అధ్యక్షురాలు శ్రీమతి జిల్లా రజిత జిల్లా జగదీష్ కి చెందిన బతుకమ్మ కి మొదటి బహుమతి లభించింది. ఈ వేడుకల్లో జివిబిఎల్ చైర్మన్ యెల్లెంకి అనిల్‌కుమార్, పి.ఎస్.టి గుండా గణేష్, నూక మారుతి, ఎస్. భాస్కర్, సాయికృష్ణ, సతీష్‌కుమార్‌తో పాటు బృంద సభ్యులు హాజరయ్యారు.

## అంగరంగ వైభవంగా దుర్గాదేవి బోనాల జాతర

సారంగాపూర్ మండలం సెప్టెంబర్ 28( తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెంబట్ల గ్రామంలో ఏర్పాటు చేసుకున్న దుర్గమ్మకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ప్రతిరోజు అమ్మవారికి రోజుకో రూపంలో అమ్మవారి నీ అలంకరిస్తూ ప్రత్యేక పూజలు చేస్తూ అదేవిధంగా ఆదివారం ఏడవ రోజున శ్రీ మహా చండి దేవీ రూపంలో అలంకరించారు అలంకరించిన అనంతరం గ్రామంలో ఉన్న మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు పెద్ద ఎత్తున సమర్పించడం జరిగింది దానితో పాటుగా ఆటపాటలతో డీజే చప్పులతో కోలాటాలతో అమ్మవారి బోనాలని ఊరేగించారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ సభ్యులు అదేవిధంగా విడిసి పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయత్ కార్యదర్శి నుండి - అసిస్టెంట్ రిజిస్టర్ గా ఎంపిక

-గ్రూప్ 2లో అసిస్టెంట్ రిజిస్టర్ ఇన్ కోపరేటివ్ డిపార్ట్మెంట్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం పొగుళ్ల పల్లి లో మెరిసిన మరో ఆణిముత్యం. కొమ్మనబోయిన సాంబయ్య - మంగమ్మ కుమారుడు నరేందర్ యాదవ్. గ్రూప్ 2 లో కోపరేటివ్ డిపార్టు మెంటు లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా ఉద్యోగం సాధించాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంచాయితి కార్యదర్శి గా, కంబాలపల్లి సమీపంలోని సంత్రాయిగూడెం లో విధులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి కోచింగ్ లేకుండా గ్రూప్ 2లో ఎంపిక అయ్యానని తెలిపారు. నరేందర్ యాదవ్ ను గ్రామస్తులు అభినందించారు. అదేవిధంగా జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ అభినందనలు తెలియజేశారు.

# హోదా ప్రధానం కాదు ప్రజల సేవే ప్రధానం

-పొలాసలో పంచాయతీ భవనం పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

పొలాస గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి.అనంతరం మాట్లాడుతూ నాకు హోదా ప్రధానం కాదు ప్రజల సేవే ప్రధానం.పొలాస గ్రామంలో ప్రతి అభివృద్ధి పని కాంగ్రెస్ పార్టీ హయాంలో జీవన్ రెడ్డి చేసిందే.ఆనాడు నేను శాసన సభ్యుడిగా మంత్రిగా ఉన్న సమయంలో అగ్రికల్చర్ కళాశాల పొలాసకు తీసుకు రావడం జరిగింది.పొలాస తిమ్మాపూర్ రోడ్ తో పాటు ఇరు వైపులా రోడ్ల నిర్మాణం చేసుకోవడం జరిగింది.గత పది సంవత్సరాలు కనీసం రోడ్ల మరమ్మతులకు తట్టెడు మట్టి పోయాలేని పరిస్థితి గత ప్రభుత్వ నాయకులది అని అన్నారు. నందన్న విమర్శకు గురి అయిన కేసుల పాలు అయిన పొలాస రోడ్ 40 ఫీట్ల రోడ్ విస్తరణ నిర్మాణం చేపట్టారు అని అన్నారు.పొలాస గ్రామానికి ఏ అభివృద్ధి చేసిన పొలాస పై నాకున్న అనుబంధం నందన్న సూచనతో చేశాను. ఆనాడు ప్రతి పక్ష నేతగా జగిత్యాల శాసన సభ్యునిగా కరీంనగర్ కేంద్రంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఈ నియోజకవర్గ ప్రధాన సమస్య బోర్నపల్లి వంతెన ప్రతిపాదన చేయగానే కెసిఆర్ 70 కోట్లు రూపాయలు బోర్నపల్లి వంతెనకు నిధులు మంజూరు చేశారని అన్నారు.కానీ ఇప్పుడు కొంతమంది అధికారం లేకుండా ఉండలేకపోతున్నారు అభివృద్ధి ముసుగులో పార్టీలు మారుతున్నారు అని అన్నారు. అభివృద్ధి అంటే ఏంటి గత పది సంవత్సరాలు ఎందుకు చేయలేదు అని



అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి పొలాస ఫిల్టర్ బెడ్ పున ప్రారంభానికి ముఖ్యమంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించానని అన్నారు.నూతనంగా ప్రారంభం అయిన ఏటీసి ఎవరు ఏ హోదాలో ప్రారంభించిన దానికి మూలం ఐటిఐ కళాశాల అన్నారు.అప్పుడు రాష్ట్రంలో ముఖ్యమంత్రులతో పోటీపడి నియోజకవర్గ అభివృద్ధిగా పనిచేశానని అన్నారు. ఆనాడు జగిత్యాలకు ఐటిఐ కళాశాల తీసుకు రావడంతోనే ఇప్పుడు ఏటీసి వచ్చింది అని అన్నారు.ఏటీసి సెంటర్ ఏ హోదాలో ఎవరు ప్రారంభించిన ఆ ప్రారంభోత్సవానికి నా కృషి ఉంది.ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబుతో నాకున్న సానిహిత్యంతో ఏటీసీ సెంటర్ జగిత్యాల నియోజకవర్గానికి చేయించాను. ఆరోజు మీరు అంత చూశారు దరూర్ క్యాంప్ లో పాత్రికేయుల సాక్షిగా అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశాం.రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్,2 లక్షల రైతు రుణమాఫీ, రైతాంగానికి సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్, కొత్త రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ,5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు,గత ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఒక్క ఇల్లు ఇవ్వలేదు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలలో ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీలో దూరి కాంగ్రెస్ ముసుగులో ఉన్నారని అన్నారు.అభివృద్ధి కోసం పార్టీ మారం అని చెపుతున్న వారికి కుర్చీలు ఎందుకు అని అన్నారు.పొలాస టెంపుల్ నిర్వాహనకు పోలాస గ్రామంలో సరైన వ్యక్తి లేరా అని అన్నారు.వేరే ప్రాంతం వారిని వేరే పార్టీ వారిని తీసుకువచ్చి ఇక్కడ కుర్చీలో కూర్చోబెట్టడం ఏంటి అని ప్రశ్నించారు.పొలాస చైతన్యవంతమైన గ్రామం బ్రాహ్మణులు, పురోహితులు అధిక సంఖ్యలో ఉన్న గ్రామం పొలాస అని అన్నారు.అలాంటి గ్రామానికి సంబంధం లేని వ్యక్తికి పదవులు అంటగట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సిద్ధంగా ఉండాలని కార్యకర్తల అభిప్రాయమే ప్రధానం. సెలెక్ట్ ఎలెక్ట్ పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ అభ్యర్థులను ఎంచుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానం రూపొందించాలని అన్నారు.పొలాస గ్రామం నుండి కోనాపూర్ వంతెన మరియు మత్తడి నిర్మాణం నా బాధ్యత అధికారులతో మాట్లాడి అంచనా వ్యయం రూపొందించాలని సూచిస్తాను. ఏ హోదా అన్నది నాకు ప్రదానం కాదు ప్రజల సేవనే నాకు ప్రదానం. ఏ హోదాలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని అన్నారు.

# ఘనంగా గూడూరులో మహా అన్నదాన కార్యక్రమం

-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ మాత దుర్గ భవాని తల్లిని దర్శించుకొని, ప్రత్యేక పూజలో పాల్గొని, ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ చంటి స్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనారిటీ



సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్, మండల నాయకులు మండల శ్రీను, మండల ఉపేందర్, మటన్ కుమార్, తంగళ్ళపల్లి సునీల్, చాంద్ పాషా, లైన్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లేపు నాగరాజు,



యూత్ నాయకులు షాజహాన్, మండల నాయకులు నాగెల్లి వీరస్వామి, హెచ్. మనోజ్, బెజ్జం మధుకర్, కురిందా కళ్యాణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు కాలనీ దుర్గామాత అమ్మవారి కి ఒడి బియ్యం సమర్పించుకున్న కార్పొరేటర్ బన్నాల

-దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ దుర్గామాత అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత అనంతరం కళ్యాణపురి కాలనీ లో ఏర్పాటు చేసిన చండీ హోమం కార్యక్రమంలో దుర్గామాత అమ్మవారి మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని సాయిరాం నగర్ కాలనీలో రాఘవేంద్ర నగర్ కాలనీలో కళ్యాణ్ పూరి కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి



మండపాలలో ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాధన వితరణ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర




నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి కోకొండ జగన్, రామాంజనేయులు, బంటి శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

-దుబాయ్ బతుకమ్మ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్.

జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు.గల్ఫ్ తెలంగాణ ఫోరం జి టి ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం, దుబాయ్ లో బతుకమ్మ పండుగ సంబరాల్లో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు.తీరొక్క పూలను అందంగా పేర్చి, ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ ను దుబాయ్ లో జరుపుకోవడం



సంతోషకరమన్నారు.మహిళలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా గౌరీ దేవికి పూజలు జరిపి బతుకమ్మ ఆట పాటలతో, కోలాటాల నృత్యాల నడుమ వేడుక ప్రాంగణం పులకించింది.రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ఖండాంతరాలను దాటిస్తూ అందరికి తెలిసేలా బతుకమ్మ పండుగ జరుపుకోవడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారధి చైర్ పర్సన్ జి.వెన్నెల గద్దర్, జగిత్యాల తాజా మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి,అల్లూరి కృష్ణవేణి, సత్యం గౌడ్,తెలంగాణ కాంగ్రెస్ దుబాయ్ ఇంచార్జ్ బాలరాజు గౌడ్, సతీష్ కుమార్,గాయకుడు అష్ట గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖరారైన వరంగల్ జిల్లా జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లు

వరంగల్ జిల్లా సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

వరంగల్:తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మొదటి అడుగు, శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి కల్పన ఆర్డీవో సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పంచాయతీ శాఖ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జడ్పిటిసి ఎంపీపీ స్థానాల కొరకు రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహించారు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జడ్పిటిసి ఎంపీపీ స్థానాల కొరకు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిని కేటాయింపు జరిగింది, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు సాంఘిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగన ఎస్ ఈ ఈ ఈ టిసి ప్రకారం బిసి రిజర్వేషన్ చేపట్టడం జరిగింది జిల్లాలో మొత్తం 11 జెడ్పిటిసి స్థానాలు. జిల్లాలో ఎంపీపీ మొత్తం 11 స్థానాలు. వరంగల్ రూరల్ జిల్లాలో 11 మండలాలు 323 గ్రామపంచాయతీలు. జిల్లాలో



జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లు... 1.నర్సంపేట ఎస్టీ మహిళ 2.ఖానాపూర్ ఎస్టీ జనరల్ 3.వర్ధన్నపేట ఎస్.సి మహిళ జనరల్ 4.గీసుకొండ ఎస్.సి జనరల్ 5.నల్లబెల్లి బిసి జనరల్ 6.నెక్కొండ బిసి జనరల్ 7.రాయపర్తి బీసీ మహిళ 8.సంగెం బీసీ మహిళ 9.పర్వతగిరి బీసీ జనరల్ 10.దుగ్గొండి జనరల్ 11.చెన్నారావుపేట జనరల్ మహిళ ఎంపీపీ స్థానాలు...నర్సంపేట ఎస్టీ జనరల్ ఖానాపూర్ ఎస్టీ మహిళ రిజర్వుడ్ వర్ధన్నపేటజి గీసుకొండ ఎస్.సి మహిళ రిజర్వుడ్ దుగ్గొండి జనరల్ నల్లబెల్లి బీసీ జనరల్ నెక్కొండ బీసీ మహిళ సంగెం బీసీ జనరల్ పర్వతగిరి బీసీ జనరల్ రాయపర్తి బీసీ మహిళ చెన్నారవుపేట జనరల్ మహిళ గా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ప్రకటించిన అధికారులు.... అలాగే **నర్సంపేట మండలం ఎంపీటీసీ స్థానాలు 7** రిజర్వేషన్ల వివరాలు బానోజీ పేట జనరల్ చంద్రయ్య పల్లి ఎస్టీ మహిళ గురుజాల ఎస్సీ జనరల్ ఇటుకలపల్లి బీసీ మహిళ కమ్మపల్లి బీసీ మహిళ లక్నపల్లి బీసీ జనరల్ రాజుపేట ఎస్టి జనరల్ **నర్సంపేట మండలం సర్పంచ్ స్థానాలు 19**ఆకుల తండా బీసీ జనరల్ భానోజిపేట ఎస్సీ జనరల్ బొజ్జ నాయక్ తండ ఎస్టి జనరల్ చంద్రయ్య పల్లి ఎస్టీ జనరల్ చిన్న గురజాల జనరల్ దాసరపల్లి బీసీ మహిళ ఏనుగుల తండా జనరల్ జి జి ఆర్ పల్లి జనరల్ గుంటూరు పల్లి ఎస్టీ మహిళ గురజాల బీసీ జనరల్ ఇప్పల తండా ఎస్టీ జనరల్ ఇటికాలపల్లి జనరల్ మహిళ కమ్మపల్లి ఎస్సీ మహిళ లక్నపల్లి బీసీ మహిళ ముత్యాలమ్మ తండా ఎస్టీ మహిళ పాత ముదుంపురం బీసీ జనరల్రాజేశ్వరరావు పల్లి జనరల్ మహిళ రాజుపేట ఎస్టి మహిళ రామవరం బీసీ మహిళ మొత్తం సర్పంచ్ ఎన్నిక కోసం 19 గ్రామాల ఎంపిక

# విప్లవ వీరకిషోరం షాహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

భగత్ సింగ్ 118వ, జయంతి వేడుకలని మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిప్ హల్, రాణి పిప్ హాల్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం పోస్ట్ ఆఫీస్ విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల ఏరియాలోని వనదుర్గ ఆలయం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అలాంటి త్యాగధనుల వల్లే స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, షహీద్ భగత్ సింగ్ 28 సెప్టెంబర్ 1907లో పంజాబ్ రాష్ట్రంలోని బంగా గ్రామంలో జన్మించారు. భగత్ సింగ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి, 23 ఏళ్ల పిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చూపిన మార్గం, ఆయన కలలోని భారత్, ప్రతి



యువకుడికి స్ఫూర్తి దాయకం. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు భరత మాత ముద్దుబిడ్డ ఉరితాడును కంఠ మాలగా వేసుకున్న అమరవీరుడు భగత్ సింగ్ జ్ఞాపకం చేసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి నేటి రాజకీయ నాయకులకు, యువతకు ఒక మార్గదర్శకం కావాలి.



దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం – ఇవే నిజమైన అర్పణలు. ఎల్లప్పుడూ ఉండాలని, భగత్ సింగ్ కలలు కంటూ వెళ్లిన సమాజాన్ని సాకారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్. రవీందర్, సుందిళ్ల రాజన్న, ధ్యానపల్లి తిరుపతి, రాంరెడ్డి, లక్ష్మీదేవి, నక్క వెంకటస్వామి, కుమారస్వామి, కొమ్ముల తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కిన దండేపల్లి మండల రాజకీయం

-పల్లెల్లో రిజర్వేషన్లపై పరేషాన్
-ఆనందంలో కొందరు విషాదంలో మరికొందరు
-ఎవరికి కలిసొచ్చిన ఈ రిజర్వేషన్లు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 దండేపల్లి

దండేపల్లి మండలంలోని రాజకీయాల హడావిడి అప్పుడే మొదలైంది జిల్లాలోని అన్ని మండలాల కంటే ప్రత్యేకంగా ఉండే మండలం దండేపల్లి మంచిర్యాల జిల్లా అధికార పార్టీ హవ వీస్తున్న ఈసారి ఎటువంటి ప్రత్యక్ష జరుగుతుందో జరగదు కానీ రిజర్వేషన్లతో బడబడ నాయకులంతా పరేషాన్ అయిపోతున్నారు రిజర్వేషన్లు రావడానికి ముందే తమకు అనుకూలంగా




వస్తాయి అని ఎవరికి వారే లెక్కలు వేసుకున్న వారు ఇప్పుడు రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో ఏ పదవికి పోటీ చేయాలో అనే పరేషాన్లు సతమవుతున్నారు. అసలు ఈ ప్రకటించిన రిజర్వేషన్లు నిజమేనా కాదా అనే ఒకరి ఒకరు ప్రశ్నించుకుంటున్నారు. దండేపల్లి మండలంలోని కొన్ని పార్టీలలో నాయకులయితే ప్రకటించబడిన రిజర్వేషన్లతో అప్పుడే విజయ సంబరాలు జరుపుకుంటున్నారు తమ ప్రత్యర్థులు కలిసి రాలేదని కొందరు తమ రిజర్వేషన్ రాకపోయినా ఎదుటి వారికి రాలేదని ఇంకొందరు ఎవరికీ వారు లెక్కేసుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారు సంబరాలు చూసి జనాలు వింతగా చర్చించుకుంటున్నారు.

# నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓనమ్ వేడుకలు

శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28.

బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ. వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ




ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోణం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాద్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసుధన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు...ప్రణవ్

– పూలను,ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ.
– మానవ జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం.

హుజురాబాద్ సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ



ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణంలో దసరా ఉత్సవాలు నిర్వహించాలి

-ఎసిపి రవీందర్ రెడ్డి



నల్లబెల్లి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో గత సం,, నల్లబెల్లి మండల కేంద్రంలో దసర ఉత్సవాల సందర్భంగా గొడవలు జరగటం తో ఈ సంవత్సరం ఎలాంటి గొడవలు జరుగకుండా ఆదివారం రోజు నర్సంపేట ఎసిపి రవీందర్ రెడ్డి, దుగ్గొండి సి ఐ సాయి రమణ నల్లబెల్లి పోలీస్స్టేషన్లో ఆల్ పార్టీస్ పొలిటిషన్ మీటింగ్ పెట్టి దసర ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ ఆల్ పార్టీస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నారం గ్రామంలో దొంగతనం



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)

మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో అర్ధరాత్రి మహిళ మెడలో నుండి 2 తులాల చైన్ ను దొంగలించిన దొంగ, పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ కుటుంబ సభ్యులు,గ్రామానికి చేరుకున్న మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్.దొంగతనం ఘటన పై విచారణ చేస్తున్న పోలీసులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపునకు కృషి చేయాలి



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్28(తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతుదారుల గెలుపునకు కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు.ఆదివారం జన్నారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ఎస్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన విధానాలను ఎమ్మెల్యే వారికి వివరించారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు స్థానిక ఎన్నికలు చక్కని అవకాశం అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ సర్పంచ్ లను, జెడ్పిటిసిలను ఎంపిటిసిలను గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ల

# జన గర్జన సభకు భారీగా బయలుదేరిన టిఆర్ఎస్ శ్రేణులు



తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంకి టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చలో అచ్చంపేట జన గర్జన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు అచ్చంపేట జిల్లా గర్జన బహిరంగ సభకు అచ్చంపేట నియోజకవర్గం నుంచి భారీగా టిఆర్ఎస్ కార్యకర్తలు బయలుదేరారు. ముఖ్యంగా అచ్చంపేట నియోజకవర్గంలోని చారకొండ మండల లో శనివారం రోజున అన్ని అన్ని గ్రామాల నుంచి మాజీ ఎంపీపీ, సర్పంచ్ గుండె నిర్మల విజేందర్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## అమ్మవారి సేవలో ఆదర్శంగా నిలిచిన పవర్ ఫ్రెండ్స్,పవర్ బాయ్స్ యూత్



మల్లాపూర్ సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి అమ్మవారి సేవలో పాల్గొంటున్న మాతలకు, స్వాములకు, ప్రజలకు అమ్మవారి ప్రతిష్టాపన మరియు బోనాల పండుగ, నిమజ్జనం రోజున పెద్ద మొత్తంలో మజ్జిగ మరియు వాటర్ ను పంపిణీ చేస్తూ పవర్ ఫ్రెండ్స్ యూత్ మరియు పవర్ బాయ్స్ యూత్ గ్రామంలో ఆదర్శంగా నిలుస్తున్నారు వీరిని గ్రామ ప్రజలు అభినందించారు.

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం



కొడకండ్ల సెప్టెంబర్ 28(తెలంగాణ పత్రిక):

మండలంలోని మొండ్రాయిలో కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 5వ రోజు జాతీయ సేవా పథకంలో భాగంగా శ్రమదానం కొనసాగించారు.గిర్ని తండా దుర్గమ్మ దేవాలయం పరిసరాలు , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణ , ప్రధాన రహదారి నుండి గిర్ని తండాకు పోయే సీసీ రోడ్డు పక్కన ఉన్నటువంటిపిచ్చి మొక్కలను, చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. ఇంటిఇంటికి తిరిగి మన ఇంటి చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి జాంబ, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధీర్ నాయక్ , గ్రామపెద్దలు కిషన్ నాయక్, హేమాని నాయక్ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## దుర్గాష్టమి, దసరా ఉత్సవాలకు 5000 విరాళం

-టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పట్టిక ప్రతినిధి):-

మహాబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో వైభవంగా దుర్గాష్టమి, దసరా ఉత్సవాలను వైభవంగా జరుపుకునే దానికోసం, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్ కు, ఆదివారం రోజున గూడూరు మాజీ ఎంపిటిసి, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల రాధిక సురేందర్ యాదవ్ 5000 రూపాయలు విరాళంగా ఇచ్చారు. వారితోపాటు మేరెడ్డి సురేందర్, దేశ్ నరేష్, సురేష్, సంతోష్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

## తిలక్ నగర్ లో మహా అన్నదానం ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు

కోదాడ : సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )



అన్నదానాలు పుణ్యకార్యాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని తిలక్ నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న తిలక్ నగర్ వాసులను అభినందించారు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు మహిళలు బతుకమ్మ పండుగను ఆనందోస్తాలతో నిర్వహించుకోవాలన్నారు బతుకమ్మ పండుగ కుముందస్తు గా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ గారి (మనసులోని మాట) "మన్‌ంకి బాత్" 126 ఎపిసోడ్ ను లిమన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో నిర్వహించడం జరిగింది.

-ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిబిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి మన్ం కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు,

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



దేశ ప్రజలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా ఆత్మీయంగా సంభాషించారనీ. ఈ సందర్భంగా ఆయన దేశ అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత పాత్ర, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, మహిళా సాధికారత వంటి పలు కీలక అంశాలపై తన ఆలోచనలు పంచుకున్నారు.ప్రధాని సాధారణ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకుంటూ, స్ఫూర్తిదాయక కథనాలను పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.మన్ కీ బాత్" ద్వారా ప్రధాని దేశ యువతకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు, వ్యాపారవేత్తలకు , కార్మికులకు ప్రోత్సాహం అంద జేస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజలలో దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యతా స్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలుస్తోందనీ. కార్యక్రమ అనంతరం వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వరంగల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షుడు ఠాకూర్ విజయ్ సింగ్, యువ మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాస్, చిలువేరి అన్వేష్, కార్యదర్శి అశోక్, శోభన్, రఘు, గట్ల సాయి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలకు జీ.పీ లకు నిధులు కేటాయించకపోవడం రాష్ట్రప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



మహిళలు పాడే బతుకమ్మ పాటల్లో ప్రభుత్వ వైఫల్యాలే వినిపిస్తున్నాయి .అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఏఐఎఫ్ డి డబ్ల్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ జ్యోతిబస్ నగర్ లో బహుజన బతుకమ్మ సంబరాలు .అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ ఈరోజు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు) ఆధ్వర్యంలో మహిళా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి, మాకు విద్య వైద్యం ఉచితంగా అందించాలి, మద్యపానాన్ని నిషేధించాలి, మాకు రిజర్వేషన్లు, భద్రత,ఉపాధి,గౌరవం కావాలి. రైతులకు నేరుగా యూరియాను అందించాలని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్ కాలనీలో బహుజనుల బతకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య(ఏఐఎఫ్ డి డబ్ల్యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా పాల్గొంటున్న వేళలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు మాత్రం ప్రజల జీవితాలకు చేదు అనుభవాలను మిగులుస్తున్నాయని మహిళలు " బతుకమ్మ నీ పూలలో రంగుల్లాగా మాకు సంతోషాలు రావాలి. కానీ ప్రభుత్వ వైఫల్యాల వల్ల మా జీవితాలు కన్నీటి చరిత్రలు అయిపోయాయని", మహిళలందరూ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇస్తామన్న చీరలు సకాలంలో అందించకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పండుగ అయినా బతుకమ్మను రాజకీయ ప్రదర్శనకు వేదికగా మార్చడం కాకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాల వల్ల రైతులు నష్టపోయిన పంటకు పంట నష్టం పరిహారం అందించాలని, యూరియా కొరతను నివారించాలని, మహిళా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను తక్షణమే పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డి డబ్ల్యు జిల్లా కమిటీ సభ్యురాలు పుట్టపాక సునీత, గడ్డం స్వరూప, బెజ్జంకి అచల, ఈర్ల అనుష, మోటం సుహాసిని, మేడిద ప్రమీల, పిట్టల అనిత, గడ్డం నిర్మల, పుట్టపాక రవళి, లక్ష్మి, పుష్ప, జ్యోతి, సుశీల, ఐలమ్మ,రామక్క, రజిత తదితరులు పాల్గొన్నారు.

## పండుగ ముగిసే వరకు ఇసుక లారీలను నిలిపివేయాలి

మంగపేట,సెప్టెంబర్ 27,(తెలంగాణ పత్రిక)



సద్దుల బతుకమ్మ దసరా పండుగ ము గిసే వరకు ఇసుక లా రీలను నిలుపుదల చేయాలని రమణ క్కపేట గ్రామ అధ్య క్షులు ఇందారపు లక్ష్మణ్ రావు ఆది వారం ఓ పేపర్ ప్రక టనలో అన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట,వెంకటా పురం,వాజేడు, మండలాలలో నడు స్తున్న ఇసుక క్వా రీల నుంచి వస్తున్న ఇసుక లారీల వల్ల సద్దుల బతుకమ్మ దసరా సమీపిస్తున్న తరుణంలో పట్టణాల నుండి అలాగే స్కూళ్ల నుండి కాలేజీల నుం డి విద్యార్థిని విద్యా ర్థులు సొంత ఊర్లకు చేరుకున్నారు.అలా గే వివిధ పనులు చేసుకుంటూ పట్ట ణాల్లో జీవించేవారు ఈ పండుగలను ఆ నందంగా జరుపు కోవాలని సొంత ఊర్ల కు చేరుకున్నారు. ఏ దైనా పని నిమిత్తం బయటకు వెళ్లాలంటే ఇసుక లారీలతో ప్ర యాణం అత్యంత ప్రమాదకరంగా మా రింది రోడ్డుపై నిల పడం వల్ల పండుగలు సమీపించి ఊర్లలో రద్దీ పెరిగిన దృష్ట్యా ఎటువంటి ప్రమా దాలు అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఉండాలంటే పండుగ ముగిసే వరకు ఇసుక లారీ లను అధికారులు నిలిపి వేయాలని రమణక్కపేట కాం గ్రెస్ పార్టీ గ్రామ కమి టీ అధ్యక్షుడు ఇందా రపు లక్ష్మణరావు అ ధికారులను డిమాం డ్ చేశారు.మండల వ్యాప్తంగా కూడా ప్రజలు ఇదే కోరు కుంటున్నారని ఆ యన తెలియజేశారు. అధికారులు స్పం దించి కొద్ది రోజుల వరకు ఇసుక లారీ లను నిలుపుదల చేయాలని కోరారు.

## ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వరయోగుల గోవిందస్వామి సంస్మరణ సభ

వరంగల్ జిల్లా సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



వరంగల్ నగర గోవిందరాజుల గుట్ట గిర్మాజీపేట వద్ద దివి 28/9/2025 ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీ గోవిందరాజ స్వామి గోశాల యందు ప్రముఖ స్వతంత్ర సమరయోధులు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. రిటైర్డ్ ఉపాధ్యాయులు వరయోగుల గోవిందస్వామి సంస్మరణ సభను నిర్వహించడం జరిగినది శ్రీ గోవిందరాజ స్వామి గోశాల వ్యవస్థాపకులు శ్రీ వరయోగుల లక్ష్మణ స్వామి నాన్నగారైన శ్రీ గోవిందరాజ స్వామి ధర్మకర్త ప్రముఖ స్వతంత్ర సమరయోధులు గాంధీయవాది మాజీ మంత్రివర్యులు హయగ్రీవ చారి ముఖ్య అనుచరుల తన జీవితాంతం గాంధీయ సిద్ధాంతాన్ని ఆచరించిన గాంధీయవాది ప్రముఖ స్వతంత్ర సమరయోధులు శ్రీ వరయోగుల గోవిందస్వామి సంస్మరణ సభను నిర్వహించడం జరిగినది ముఖ్య అతిథులుగా తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమ సంస్థ స్టేట్ కమిటీజనరల్ సెక్రెటరీ బి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమ సంస్థ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కత్తెర శాల కొమురయ్య ప్రముఖ స్వతంత్ర సమరయోధులు పెద్దమ్మ గడ్డ వాస్తవ్యులు హనుమకొండ మల్లయ్య వీరితోపాటు శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆలయ అర్చకులు జగన్నాథం వెంకటేశ్వర్లు. తాడూరి గోపి. వరయోగుల చక్రపాణి. మణికంఠ టింకు. వరయోగుల వెంకటేశ్వర్లు. కాకుష్టం సుకు చందు. లతోపాటు పెద్ద ఎత్తున అభిమానులు బంధువులు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు విచ్చేసి శ్రీ వరయోగుల గోవిందస్వామి సేవలను కొనియాడుతూ ఎంతోమందికి ఆదర్శప్రాయమైన గాంధీయ సిద్ధాంతాన్ని నమ్మి జీవితాంతం గాంధీయ సిద్ధాంతాలకు అవలంబించినటువంటి మహానుభావుడు ఎంతోమందికి విద్యాదానం చేసి సంఘంలో గౌరవమైన సమాజం కోసం పాటుపడి జీవితాంతం బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించి ఎంతోమంది భావి భారత పౌరులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దినటువంటి మహానుభావుడు అని స్వతంత్రోద్యమంలో వినలేని సేవ చేసినటువంటి శ్రీ వరయోగుల గోవిందస్వామి పవిత్ర ఆత్మ శాంతించాలని అతనికి స్వర్గలోక ప్రాప్తి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంఘీభావం తెలియచేస్తూ వారి కుటుంబానికి ఆ గోవిందరాజ స్వామి వారు మనో ధైర్యాన్ని కల్పించి గోవిందస్వామి లేని లోటును తీర్చాలని మనస్ఫూర్తిగా వేడుకుంట శ్రీ గోవింద స్వామి పవిత్ర ఆత్మ శాంతించాలని భగవంతుని వచ్చిన వ్యక్తులు ముఖ్య అతిథులు కోరుకోవడం జరిగినది

## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28.





శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ్ నగర్ లో, చందానగర్ డివిజన్ లోని శివాజీ నగర్ మరియు పలు కాలనీలలో ఆయా ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చండీ హెూమం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కే రాంచందర్, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.